**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:337 | గురువారం, జూలై 10 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# కేసీఆర్, జగన్ అనుబంధంతో తెలంగాణకు తీరని నష్టం

హైదరాబాద్: మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు.



**ఆ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంత రైతులకు మరణ శాసనం**

“బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించుకోవచ్చున్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. నగరంలో ఏపీ ప్రజలు 20 శాతం వరకూ ఉన్నారు. హైదరాబాద్‌కు ఉమ్మడి జలాల నుంచి తాగునీరిచ్చేలా కేసీఆర్ చర్చించాల్సింది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది.
తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేది. 2లో..



## నమీబియాలో ప్రధాని..

### సంప్రదాయ డప్పు కొడుతూ సందడి

ఎనిమిది రోజుల విదేశీ పర్యటనలో భాగంగా బుధవారం మోదీ నమీబియాకు చేరుకున్నారు. ఆ దేశ అధ్యక్షురాలు నెటుంబో నంది ఎన్‌దైత్వా ఆహ్వానం మేరకు తొలిసారి ఆ దేశంలో పర్యటిస్తున్నారు. దీంతో ఆ ఆఫ్రికన్ దేశానికి వెళ్లిన మూడో ప్రధానిగా మోదీ నిలిచారు నమీబియాలోని విండ్‌హోక్‌లో చేరుకున్న మోదీకి ఘన స్వాగతం లభించింది. 2లో..

## పాశమైలారం ఘటన.. ఆ 8మంది చనిపోయినట్లే!



2లో..

## వైయస్సార్సీపి పార్టీ అంటేనే..!! నివురు గప్పిన నిప్పులాంటిది..??



నివురు గప్పిన నిప్పులకు.. “ఈదురు గాలులు, పరమట గాలులు”.. వీచనివ కూడదు..?
నివురు గప్పిన నిప్పులు..!! అగ్గి రవ్వలై రాష్ట్రాన్ని కాల్చేస్తాయి..??
అందుకు నిదర్శనం, రైతుల గిట్టుబాటు ధర కోసం గుంటూరు మిర్చి యార్డ్ లో జన ప్రవాహం.. ఇప్పుడు బంగారు పాల్యంలో మామిడి రైతుల జన ప్రభంజనం..!!
ఇప్పటివరకు రైతులను.. “చిన్నచూపు చూసిన”.. ఏ ప్రభుత్వం తిరిగి అదే ప్రభుత్వం వస్తుందని ఊహించుకోవడం చరిత్రలో లేదు..!!

2లో

## 200 కంపెనీలకు మెయిళ్లు..

## వైకాపా కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం



- మహిళా ఎమ్మెల్యేపై దాడి: మహిళా ఎమ్మెల్యేను కించపరిచేస్తే ఎందుకు స్పందించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.
- అప్రమత్తంగా ఉండాలని సూచన: జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రి అప్రమత్తంగా ఉండాలన్నారు.
- నిత్యావసరాల ధరల తగ్గింపు: ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించామని సీఎం చెప్పారు.
- మంత్రివర్గ ఉపసంఘం కృషి: ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందన్నారు.
- ప్రచారంలో వైఫల్యం: చేసిన మంచిని ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యారని చంద్రబాబు ఆక్షేపించారు.

2లో

# సంపాదకీయం

## మూలాలు విస్మరిస్తే మనుగడ కష్టం

జాతీయ పార్టీలు-భారత జాతీయ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ- రెండూ తమ రూపురేఖల్ని దిద్దుకునే క్రమాన్ని వేగవంతం చేస్తున్నాయి. జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీలో వివిధ రాష్ట్రాల అధ్యక్షుల నియామకంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ముద్ర స్పష్టంగా కనబడుతోంది. సంస్థాగత నియామకాల్లో మొదటి నుంచీ సిద్ధాంతాలకు కట్టుబడినవారు, అధికారంలో లేకపోయినా పార్టీ కోసం పనిచేసే వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్న విషయమై సంఘ్, బీజేపీల మధ్య ఒక అవగాహన ఏర్పడినట్లు జరుగుతోన్న పరిణామాలు విశదం చేస్తున్నాయి. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, ఏబీవీపీ, యువమోర్చాలతో బలమైన సంబంధం ఉన్న ఎన్.రామచందర్ రావు, మాధవ్‌లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడమే ఇందుకు నిదర్శనం. మాధవ్ తండ్రి పి.వి. చలపతిరావు నిబద్ధ సంఘీయుడు. పదేళ్ల వయస్సు నుంచే ఆర్‌ఎస్‌ఎస్‌లో పనిచేసిన చరిత్ర ఆయనకు ఉన్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా, ఎమ్‌ఎల్‌సీగా కూడా ఆయన పనిచేశారు రామచందర్ రావుకు అలాంటి నేపథ్యం ఏమీ లేదు. ఇంటా, బయటా ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ విద్యార్థి దశనుంచే ఒక భావజాలానికి కట్టుబడి రకరకాల దాడులను ఎదుర్కొని నిలబడిన చరిత్ర ఆయనది. ఏపీ, తెలంగాణలోనే కాదు, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, హిమాచల్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో సంఘ్ నేపథ్యం ఉన్నవారికే పార్టీ పగ్గాలు అందించారు. దేశంలో హిందూత్వ భావజాలం విస్తరిస్తున్నందువల్ల వ్యక్తులు, కులాలకు అతీతంగా భారతీయ జనతా పార్టీని ఒక సైద్ధాంతిక పార్టీగా బలోపేతం చేయగలమనే విశ్వాసం ఆ పార్టీ నేతల్లోను, సంఘ్ పెద్దల్లోనూ కనబడుతున్నట్లు స్పష్టమవుతోంది. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశంలో నలుమూలలా హిందూ సమ్మేళనాలు ఏర్పాటు చేసి హిందువులను సంఘటితం చేయాలని గత వారం ఢిల్లీలో జరిగిన మూడు రోజుల ప్రాంత ప్రచారక్ సమావేశం పిలుపునిచ్చింది.సామాజిక, రాజకీయ సమీకరణాలకు భిన్నంగా మత ప్రాతిపదికగా ఒక పార్టీని పటిష్ఠం చేయడం సాధ్యమవుతుందా? ప్రజల్లో విస్తృత ఆమోదయోగ్యత ఉంటుందా? ఇతర రాజకీయ పార్టీల నుంచి బీజేపీలో చేరినవారు అందులో ఇమడగలుగుతారా అన్న చర్చ భారతీయ జనతా పార్టీలో ఎప్పటి నుంచో జరుగుతోంది. బీజేపీలో చేరేందుకు ఒకప్పుడు తెలుగుదేశం మాజీ నేత పి.ఉపేంద్ర ఆసక్తి చూపినప్పుడు 'మా పార్టీలో నీవు ఇమడగలవా ఆలోచించుకో' అని మాజీ ప్రధాని వాజపేయి హెచ్చరించారు. ఈ విషయాన్ని ఉపేంద్ర తన ఆత్మకథలో రాసుకున్నారు. వాజపేయి మాటలను రుజువు చేస్తూ ఆయన ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారు. అయితే అప్పటి బీజేపీ వేరు, ఇప్పటి బీజేపీ వేరు అని వాదించేవారున్నారు.

బీజేపీ హిందూత్వ భావజాలానికి భిన్నంగా కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం అజెండాగా ముందుకు సాగుతోంది. తెలంగాణలో ఇటీవల మంత్రివర్గ విస్తరణలో మాల, మాదిగ, బీసీ నేపథ్యం ఉన్నవారికి అవకాశం కల్పించారు. తెలంగాణ, బిహార్, జార?ండ్, ఒడిషా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఢిల్లీ, హరియాణాలలో దళిత లేదా బీసీ వర్గాలకు చెందిన వారినే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమిస్తే ఛత్తీస్‌గఢ్ పార్టీ సారథ్యాన్ని ఆదివాసీకి అప్పగించారు. వెనుకబడిన వర్గాలకు చెందిన భూపేష్ బఘేల్, సచిన్ పైలట్‌లను పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు 13 మందిలో ఆరుగురు దళిత, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందినవారు. దీన్ని బట్టి చూస్తే సాధ్యమైనంత మేరకు పార్టీలో అగ్రవర్ణాల సంఖ్యను తగ్గిస్తూ పార్టీని సైద్ధాంతికంగా, సంస్థాగతంగా సామాజిక న్యాయానికి ప్రతీకగా మార్చాలని రాహుల్ ప్రయత్నిస్తున్నట్లు స్పష్టమవుతోంది. కాంగ్రెస్‌ను బహుజనుల పార్టీగా, బీజేపీని అగ్రవర్ణాల పార్టీగా చిత్రించేందుకు ఆయన అనేక విధాలుగా ప్రయత్నిస్తున్నారు. కులగణనను ఆయన ఒక ప్రచారాంశంగా మార్చారు. రాజ్యాంగానికీ, మనుస్మృతికీ మధ్య వైరుధ్యంపై చర్చను రేకెత్తిస్తున్నారు. కాని ఈ ప్రయోగం విజయవంతం అవుతుందా? బీజేపీకి, కాంగ్రెస్‌కూ మధ్య సైద్ధాంతిక వైరుధ్యం ఉన్నదని ప్రజలు, ముఖ్యంగా సామాన్యులు ఎంతవరకు భావిస్తున్నారు? దళితులను, బలహీన వర్గాలను పార్టీ పోస్టుల్లో నియమించినంత మాత్రాన అగ్రవర్ణాలు, పలుకుబడిగలిగిన వారి ప్రభావం లేకుండా పోతుందా? అన్న ప్రశ్నలు పార్టీ నేతల్లో తచ్చాడుతున్నాయి. ఏది ఏమైనా భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలు రెండు సైద్ధాంతిక ఆలోచనా విధానాలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకునేందుకు ప్రయత్నించడం ఆహ్వానించదగిన పరిణామం. కష్టపడకుండా వచ్చిన సంపద, వ్యక్తిత్వం లేని జ్ఞానం, నైతికత లేని వ్యాపారం, విలువల్లేని రాజకీయాలు మంచివి కావని ఒక మేధావి అన్నారు. ఈ రెండు పార్టీలు తమ ఆర్థిక, సామాజిక విధానాలను ప్రజలు మరింత స్పష్టంగా అర్థం చేసుకునే విధంగా అజెండాలను రూపొందించగలగడం అవసరం. చాలా కాలంగా రెండు పార్టీల ఆర్థిక విధానాలకు పెద్దగా తేడా లేదనే అభిప్రాయం ప్రజల్లో నెలకొన్నది. కాంగ్రెస్ అనుసరించిన ఆర్థిక విధానాలనే తాము మరింత వేగవంతంగా అమలు చేశామని భారతీయ జనతా పార్టీ నేతలు చెప్పుకున్నారు. ఆర్థిక విధానాల విషయంలోనే కాదు, అనేక ఇతర అంశాలలో కూడా కాంగ్రెస్ అనుసరించిన పంథాకు, బీజేపీ అనుసరిస్తున్న పంథాకు తేడా లేదని చెప్పేందుకు ఆస్కారం కలిగింది. తమ అజెండాల భిన్నత్వాన్ని ప్రజలు అర్థం చేసుకునేలా జాతీయ పార్టీలు రెండూ మరింత బలంగా ప్రయత్నిస్తే వచ్చే ఎన్నికలు మరింత ఆసక్తికరంగా మారుతాయనడంలో సందేహం లేదు.

జాతీయ పార్టీల తీరుతెన్నులు ఇలా ఉంటే అనేక ఇతర పార్టీలు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలకు అసలు సైద్ధాంతిక స్పష్టత ఉన్నదా అని అనుమానం కలుగుతోంది. మొదటి ఐదు సార్వత్రిక ఎన్నికల్లో 40 శాతానికి పైగా ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ బలహీనపడ్డ తర్వాతే దేశంలో ప్రాంతీయ పార్టీల ఎదుగుదలకు ఆస్కారమేర్పడింది.

1977 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీల కూటమి చేతుల్లో పరాజయం పాలైంది. 1984 తర్వాత కాంగ్రెస్ మెజారిటీ ప్రభుత్వం ఏర్పాటు చేయలేని దుస్థితి ఎదుర్కొంటూ వచ్చింది. 1998 నాటికి 177 పార్టీలు రంగంలో ఉన్నాయి. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం 19 పార్టీల కలయికతో ఏర్పడితే 1998లో వాజపేయి నేతృత్వంలో 23 పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పాటయింది. ప్రాంతీయ వాదంతో పాటు ప్రాంతీయ పార్టీలు బలోపేతమయ్యాయి. వెనుకబాటుతనం, అస్తిత్వ రాజకీయాలు వంటి వాటికి ప్రజలు ప్రాధాన్యతనిచ్చారు.

కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును ప్రాంతీయ పార్టీలకే కాక, బీజేపీకి కూడా హస్తగతం చేస్తూ బలహీనపడింది. దేశ ప్రజానీకంలోని వివిధ వర్గాల ప్రయోజనాలను పరిష్కరించగల నాయకత్వాన్ని అందించలేకపోవడం వల్లే కాంగ్రెస్ బలహీనపడింది. సోషలిజం, లౌకికవాదం వంటి తన మూలభావనలకు దూరంగా పోవడం వల్లే కాంగ్రెస్ తన సంప్రదాయ ఓటు బ్యాంకును కోల్పోతూ వచ్చింది. తన ప్రాభవాన్ని మళ్లీ పునరుద్ధరించుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. విచిత్రమేమంటే ప్రాంతీయ పార్టీలు కూడా తమ మూల భావనలకు దూరం పోవడం వల్లే అస్తిత్వ పరీక్షలో పడ్డాయనడంలో సందేహం లేదు. ఇవాళ డీఎంకే, అన్నాడీఎంకే, బీజేడీ, సమాజ్‌వాదీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, బీఆర్‌ఎస్‌తో పాటు అనేక ప్రాంతీయ పార్టీలు అస్తిత్వ పరీక్షలో ఉన్నాయి.

# వైయస్సార్సీపి పార్టీ అంటేనే..!! నివురు గప్పిన నిప్పులాంటిది..??

మొదటిపేజీ తరువాయి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్

జూలై 9 జనసముద్రం న్యూస్

ఆంధ్ర రాష్ట్రంలో చిన్న కారు సన్న కారు రైతులను కౌలు రైతులను పట్టించుకోవడం లేదంటూ.. వాళ్లు చెమటోడ్చి కష్టపడి పండించిన పంటలకి గిట్టుబాటు ధర లేక, అప్పులు ఊబిలో కూరుకు పోతుంటే పట్టించుకున్న నాధుడే లేడు. రైతు పండించిన ఏ పంటక కు గాని మద్దతు ధర లేకపోవడం బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు గాని రైతులు బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారు లోన్ అవుతేనేమీ అప్పు తెచ్చుకున్న పురుగు మందులకు ఎరువులు కు అప్పు కట్టలేక చేతికొచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇటు బ్యాంకు వారు అటు మందుల అంగడి వాళ్లు రైతులు ఇండ్ల వద్దకు వెళ్లి నడి వీధిలో నిలబడి గట్టిగా అరుస్తూ డబ్బులు ఎప్పుడు కడతావు లేని పక్షంలో నీకు జామిన ఇచ్చిన వారి అకౌంటు సీజ్ చేస్తాము. అంటూ గ్రామాల్లో అవమాన పరుస్తుంటే అది తట్టుకోలేని రైతు ఆత్మహత్య చేసుకోలేక భార్య బిడ్డలు అనాధలు అయిపోతారేమో..!! మానసికంగా కుంగిపోతూ కన్నీరు మున్నీరై ఏడుస్తూ ఇబ్బంది పడుతున్నారు, మరి కొంతమంది రైతులు ఈ అవమానం తట్టుకోలేక పురుగుల మందు తాగి. ఆత్మహత్య చేసుకోలేక ఇంటిలో వాళ్లకు చెప్పకుండా దూర ప్రాంతాలకు వెళ్లిపోవడం జరుగుతుంది, వారి ఆచూకీ కోసం వారి కుటుంబాలు సంవత్సరాలు తరబడి వెతికినా ఆచూకీ తెలియక కుమిలి పోతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి... కానీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా రైతులను చిన్నచూపు చూసిన ప్రభుత్వం మరలా తిరిగి అదే ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని



చరిత్రలో లేదు..?? అంటూ రాజకీయ మేధావులు చెప్పుకొస్తున్నారు, రైతులు బాగుంటే పల్లెలు బాగుంటాయి ఆ పల్లెలు బాగుంటే పట్టణాలు బాగుంటాయి,పట్టణాలు బాగుంటే రాష్ట్రాలు బాగుంటాయి, రాష్ట్రాలు బాగుంటే దేశం బాగుంటుంది... ఈ విషయాన్ని గమనించకుండా పాలకులు పాలించడం వెర్రితనం..!! కానీ పాలకులు ఎక్కడ మీటింగ్ పెట్టినా రైతులు దేశానికి వెన్నుముక లాంటి వాళ్ళు అంటూ ప్రజల దగ్గర చప్పట్లు కొట్టించుకోవడమం తప్ప రైతులకు చేసింది ఏమీ లేదు అంటూ రైతులు చెప్పుకొస్తున్నారు.. ఇప్పటికైనా రాజకీయ నాయకులు మీ యొక్క ఓటింగ్ శాతం ఎక్కువగా పల్లెలు నుంచే వస్తుంది తప్ప పట్టణాలు నుంచి కాదు.. తెలుసుకోవడం ఎంతైనా ఉంది, ఇప్పటికైనా అనేక మండలాల్లో కోల్డ్ స్టోరేజ్ లేవు రైతులకు సరైన అవగాహన ఇచ్చే హార్ట్ కల్చర్, అగ్రికల్చర్ వారు లేరు ఒకవేళ వారు ఉన్నా కూడా ఏ రోజు కానీ పల్లెల్లో రైతుల పొలం దగ్గర కు వెళ్లి రైతులకు అవగాహన కల్పించడం లేదు.. జీతాలు తీసుకున్నామా నిద్రపోయామా అనే మనస్తత్వంతో ఉన్నారే తప్ప, ఇటువంటి వారు ఉన్నంతకాలం మన రాష్ట్ర భవిష్యత్తు ఏ విధంగా ఉంటుందో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తెలుసుకోవలసింది ఎంతైనా ఉంది.. అంటూ రాజకీయ మేధావులు చెప్పుకొస్తున్నారు, అంతేకాక వైఎస్ఆర్సిపి పార్టీ కేవలం రాష్ట్రం మొత్తం కలిపి కూడా 20 లక్షల ఓట్లు మాత్రమే తక్కువ రావడం వారికి 11 సీట్లు మాత్రమే రావడం... ఉమ్మడి ఎన్ డి ఏ కూటమికి 164 సీట్లు రావడం జరిగింది, కానీ ఏ నియోజకవర్గంలో కూడా అనుకున్నంత ఎక్కువ మెజార్టీ కూటమికి రాలేదు...?? ప్రతిపక్షం వైఎస్ఆర్సిపి పార్టీకి.. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే వరకు కూటమి ప్రభుత్వం తెచ్చుకోకుండా పేద ప్రజలకు రైతులకు రాష్ట్రం యొక్క అభివృద్ధికి ఏ విధంగా ద్రోహదపడాల్లో తెలుసుకొని పరిపాలిస్తే ప్రతిపక్షంలో ఉండే వైఎస్ఆర్సిపి విమర్శించకుండా ఉంటుందని రాజకీయ మేధావులు చెప్పుకొస్తున్నారు.. వైఎస్ఆర్సిపి పార్టీ నివురు గప్పిన నిప్పులాంటిది.. ఆ పార్టీ నాయకుడుని ప్రజల్లోకి ఎల్లనివ్వకుండా ఎంత అడ్డుకట్ట వేసినా ప్రజలు తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మీద ఉన్న అభిమానము ఆప్యాయత ప్రేమ ఎవరూ ప్రజల్లో నుంచి చదవలేరు.. కనుక ఎన్డీఏ కూటమి రైతులకు తక్షణమే వారికి గిట్టుబాటు ధర అయితే నేమి. మిర్చి రైతులకు, మామిడి రైతులకు ఇస్తామని చెప్పిన సబ్సిడీని ఎంత త్వరగా రైతులు అకౌంట్లో వేసి ప్రతిపక్షం విమర్శలకు అడ్డుకట్ట వేస్తేనే... తప్ప... రాష్ట్రంలో బాడీ ఎలక్షన్స్ రాకముందే ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడుతుందని రాజకీయ విశ్లేషకులు మేధావులు చెప్పుకొస్తున్నారు.. ఇదేవిధంగా ప్రతి ఒక్క విషయంలో ప్రతిపక్షం, అధికారపక్షం పైన విమర్శలు కురిపిస్తే వైయస్సార్సీపి పార్టీ నివురు గప్పిన నిప్పు లా ఈదురు గాలులకు, పడమటి గాలులకు అగ్గి రవ్వలై రాష్ట్రాన్ని కుదిపేయడం జరుగుతుంది, అంటూ రాజకీయ మేధావులు చెప్పుకొస్తున్నారు.. ఎన్డీఏ కూటమి లో ఇప్పటికే కార్యకర్తల కానీ, తెలుగుదేశం అభిమానులు కానీ, కమిటీ మెంబర్లు గాని, ఏజెంట్లు గానీ, పార్టీ కోసం ప్రాణాన్ని అడ్డుపెట్టి ఎలక్షన్ చేపించిన అభిమానులు కానీ, పార్టీ కోసం ప్రతిపక్షం వాళ్ళతో రచ్చలపడి కేసులు పెట్టించుకున్న తెలుగుదేశం అభిమానులు కానీ ఇప్పటివరకు వారికి ఎటువంటి న్యాయం జరగక.. ఎమ్మెల్యేలు గానీ ఇన్చార్జిలు గాని వారిని పట్టించుకోకుండా.. వారి వారి కులాలకు మాత్రమే వారు ఏ పార్టీ వారైనా వారికే సహాయం చేస్తూ వారికే వర్కులు ఇస్తూ వాళ్ల కులపోలకు మాత్రమే మద్దతు ఇవ్వడం జరుగుతుందని.. పార్టీ కార్యకర్తలు అభిమానులు చెప్పుకోలేక బాధపడుతున్నారు, అంటూ పార్టీ పెద్దలు, మేధావులు, చెప్పుకొస్తున్నారు ఇది ఇలాగనే కొనసాగితే పార్టీకి అనేక మండలాలలో మనుగడా ఉండదు అంటూ రాజకీయ విశ్లేషకులు మేధావులు చెప్పుకొస్తున్నారు..

# నమీబియాలో ప్రధాని..

## సంప్రదాయ డప్పు కొడుతూ సందడి

మొదటిపేజీ తరువాయి

విమానాశ్రయంలో ఆ దేశ అధ్యక్షురాలు స్వయంగా ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సంప్రదాయ స్వాగత కార్యక్రమాలు అలరించాయి. అక్కడి కళాకారులతో కలిసి మోదీ కూడా డప్పు కొడుతూ వారిని ఉత్సాహపరిచారు.

జులై 2 నుంచి మోదీ విదేశీ పర్యటనలో ఉన్నారు. ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ తర్వాత చివరగా నమీబియాకు వచ్చారు. ఆ దృశ్యాలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. "ఇప్పుడే విండ్‌హోక్‌లో అడుగుపెట్టాను. ఈ దేశం విశ్వసనీయ ఆఫ్రికన్ భాగస్వామి. వీరితో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవాలని కోరుకుంటున్నాం" అని వెల్లడించారు. ఈ రోజు ఆ దేశ పార్లమెంట్‌లో ప్రసంగించనున్నారు.

# కేసీఆర్, జగన్ అనుబంధంతో తెలంగాణకు తీరని నష్టం

మొదటిపేజీ తరువాయి

### సీమాంధ్ర పాలకుల కంటే వెయ్యి రెట్లు కేసీఆర్ ద్రోహం

ఉమ్మడి ఏపీలో సీమాంధ్ర పాలకులు చేసిన అన్యాయానికి వెయ్యి రెట్లు కేసీఆర్ ద్రోహం చేశారు. సీమాంధ్ర పాలకులకు ఒక కొరడా దెబ్బ కొడితే.. కేసీఆర్‌ను వెయ్యి దెబ్బలు కొట్టాలి. గతంలో పాలమూరు-రంగారెడ్డి సామర్థ్యాన్ని ఒక టీఎంసీకి తగ్గించారు. ఏపీ 10 టీఎంసీలతో ప్రాజెక్టులు చేపడితే పాలమూరును ఒక టీఎంసీకి తగ్గించారు. ఏడాదికి కిలోమీటర్ టన్నెల్ పూర్తిచేసి ఉంటే ఎస్‌ఎల్‌బీసీ పూర్తయ్యేది. గతంలో వెయ్యికోట్ల ప్రాజెక్టు అంచనా రూ.3వేల కోట్లకు పెరిగింది. 3.64 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే ఎస్‌ఎల్‌బీసీని పక్కన పెట్టారు. కృష్ణా జలాలను దారి దోపిడీ చేసే అవకాశం ఏపీకి ఆయనే ఇచ్చారు.

### ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం

కేసీఆర్ పాలనలో నిర్ణయాలు, మా పాలనలో నిర్ణయాలపై చర్చిద్దాం. వీధుల్లో, పబ్బుల్లో, క్లబ్బుల్లో కాకుండా అసెంబ్లీలో చర్చిద్దామన్నా. దయచేసి నన్ను క్లబ్బులు, పబ్బులకు పిలవొద్దు.. నేను రాను. కేసీఆర్ ఏ తేదీ చెబితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తాం. స్పీకర్ అనుమతితో నిపుణులను కూడా అసెంబ్లీకి ఆహ్వానిస్తాం. సభా నాయకుడిగా హామీ ఇస్తున్నా.. ఎలాంటి గందరగోళం లేకుండా సభ నిర్వహిస్తాం. ప్రశాంత వాతావరణంలో అర్థవంతమైన చర్చ నిర్వహిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. ఆయన ఆరోగ్యంగా ప్రజాజీవితంలో ఉండాలి. కేసీఆర్‌కు ఇబ్బంది లేకుంటే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే చర్చపెడదాం. అక్కడ మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం. నాకేమీ భేషజాలు లేవు.. కేసీఆర్ నాకంటే చాలా సీనియర్. నేను కూడా రావాలని ఆయన కోరుకుంటే తప్పకుండా వెళ్తా. ఫామ్‌హౌస్‌లో భేటీకి కేసీఆర్ తేదీ నిర్ణయించి చెప్పాలి. ఎర్రవల్లికి మంత్రుల బృందాన్ని పంపిస్తా. కేసీఆర్‌కు ఇబ్బంది లేకుండా అక్కడే చర్చిద్దాం.

### మీ కుటుంబ గొడవలను జనం గమనిస్తున్నారు

నేపాల్‌లో ఓ యువరాజు కుటుంబంలో అందర్నీ చంపి రాజయ్యాడు. కేసీఆర్ కుటుంబంలో సమస్య ఉంటే కూర్చుని మాట్లాడుకోవాలి. కులపెద్దలు, పెద్ద మనుషులతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి. కేసీఆర్ కుటుంబ గొడవలు వీధి బాగోతాల్లా ఉన్నాయి. బావ, బావమరిది, చెల్లి గొడవలను జనం గమనిస్తున్నారు" అని రేవంత్ రెడ్డి అన్నారు.

# 200 కంపెనీలకు మెయిళ్లు..

అమరావతి: ఏపీకి పెట్టుబడులు రాకుండా అడ్డుకునేందుకు వైకాపా చేస్తున్న కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా వివిధ సంస్థలకు మెయిళ్లు పెట్టడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు.

పెట్టుబడులను అడ్డుకునేందుకు వైకాపా చేస్తున్న కుట్రలను మంత్రివర్గ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. ఏపీఎండీసీ బాండ్లలో పెట్టుబడులు పెట్టొద్దని 200 కంపెనీలకు ఈ-మెయిళ్లు పెట్టారని తెలిపారు. వైకాపా కుట్రలపై విచారణకు ఆదేశిస్తామని మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రకటించారు.

### మంత్రులు సంతృప్తికరంగా పనిచేయడం లేదు

మంత్రులెవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను కించపరిచేస్తే ఎందుకు స్పందించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించామని సీఎం చెప్పారు. ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందన్నారు. చేసిన మంచిని ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యారని చంద్రబాబు ఆక్షేపించారు. జగన్ కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలన్నారు.

# పాశమైలారం ఘటన.. ఆ 8మంది చనిపోయినట్లే!

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్‌ఏ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.

# కల్తీ కల్లు ఘటనలో మరొకరి మృతి.. పోలీసుల అదుపులో నిర్వాహకులు

హైదరాబాద్: కల్తీ కల్లు కేసులో ఐదుగురు నిర్వాహకులను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కల్లు కాంపౌండ్లు నిర్వహిస్తున్న నగేశ్ గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్ గౌడ్, తీగల రమేశ్‌పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. నిర్వాహకులకు సంబంధించిన ఐదు షాపులను ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. మొత్తం 600 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకున్నారు. కల్లు కాంపౌండ్‌లో మంగళవారం కల్తీ కల్లు తాగి 19 మంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. బుధవారం గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) మృతి చెందగా.. ఓ ప్రైవేటు ఆస్పత్రిలో స్వరూప అనే మహిళ ప్రాణాలు విడిచారు. అంత్యక్రియల కోసం ఆమె మృతదేహాన్ని తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. కల్తీ కల్లు తాగి చనిపోయినట్లు తేలడంతో పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మరో 15 మంది పంజాగుట్ట నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.

జనసముద్రం న్యూస్
గురువారం, జూలై 10 ,2025

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

- బయ్యారంలో కార్మిక సంఘాల సమ్మె

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 10**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లో దేశవ్యాప్త కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో భాగంగా బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వరకు కార్మికుల భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మెయిన్ రోడ్డుపై కార్మికుల నిరసన కార్యక్రమం చేపట్టి కార్మిక చట్టాలను రద్దు చేయాలని నినాదించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ– టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం సిఐటియు జిల్లా నాయకులు వల్లాల వెంకన్న ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదర్ ల్లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు ఉపాధిని అవుట్సోర్సింగ్ చేయడం స్థిర–కర ఉపాధిని తీసుకురావడం ఆమోదైర్యం కాదని అన్ని రకాల కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అన్నారు, ఈపీఎఫ్ పెన్షన్ కనీసం 9000 రూపాయలు చెల్లించాలని వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు స్కీం వర్కర్లకు మోటర్ కార్మికులకు నిర్మాణ కార్మికులకు వైద్య సహాయం క్రమబద్ధమైన ఆదాయం పెన్షన్ ఉండేలా చూడాలని అన్నారు ఒక కార్మిక సంఘం ఏర్పాటు చేసుకోవాలని లేబర్ కమిషన్ ముందు దరఖాస్తు



సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్ నమోదు చేసుకోవాలి ,అలానే సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐఎల్ఓ కన్వెన్షన్ లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేశారు ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలని ఆహార పదార్థాలు మందులు వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నులు మినహాయించాలని అన్నారు. వంటగ్యాస్ పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంఖాన్ని తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రిక చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు రంగానికి బదిలీ చేయడం ఆపేయాలని జాతీయ ఆస్తుల అమ్మకాలను నిలిపేయాలని ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదన చట్టాన్ని సవరించాలి. బొగ్గు ఉత్పత్తుల నుండి వచ్చే లాభంలో 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం ముఖ్యంగా రైతులు గిరిజన వర్గాల సంక్షేమ కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫారసు ప్రకారం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విత్తనాలు ఎరువులు, విద్యుత్ పై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలని పంటల బీమాను ప్రవేశపెట్టాలి రుణ బాధ్యతను రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు విద్యుత్ సవరణ చట్టం 2022 రద్దు చేయాలని విద్యుత్తు రంగంలో ప్రైవేటీకరణ విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని సంవత్సరానికి ?200 రోజులు ఉపాధి హామీ ఇవ్వాలని రోజుకో 600 వేతనాలు ఇవ్వాలని అన్నారు అందరికీ ఉచిత విద్యా వైద్యం అందించాలి ఆరోగ్య సంరక్షణకు తాగునీరు పారిశుధ్య గృహ నిర్మాణం అంశాలపై ప్రభుత్వం హామీలు ఇవ్వాలి 2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి అడవి హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ కఠినంగా అమలు చేయాలి జీవ వైవిధ్య చట్టం 2023 అటవీ వినియోగ చట్టాన్ని చేసిన సవరణలు ఉపసంహరించుకోవాలి అడవి భూముల్ని పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణ అన్నిటిని తొలగించాలి తద్వారా అటవీ భూమిని రక్షించుకోవాలి భవన నిర్మాణ కార్మికులకు స్కీం వర్కర్లకు ఈఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలి ఇస్లాం పోర్టల్ నమోదు చేసుకొని కార్మికులందరికీ సంక్షేమ నిధి ఉపయోగించి ఆరోగ్య భీమా పురుడు ప్రయోజనాలు సహాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అలానే ఈ సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలియజేస్తూ వివిధ రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజయ్య ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బండారు ఐలయ్య ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు జగ్గన్న లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కాలనీ వెంటనే రద్దు చేయాలని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ ప్రభుత్వ రంగ కార్మిక గుర్తించాలని మోడీ కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు అలానే ఈ కార్యక్రమంలో టియుసిఐ బయ్యారం ఏరియా కార్యదర్శి పూజల లచ్చయ్య రైతు సంఘం నాయకులు నంబూరి మధు సిఐటియు నాయకులు మోహన్ పి వై ఎల్ నాయకులు తుడుం వీరభద్రం తోకల వెంకన్న భక్తుల ధనుంజయ గుర్రం పూర్ణ ఎస్.కె లతీఫ్ అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులు ట్రాక్టర్ వర్కర్స్ ఆటో వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

**జన సముద్రం న్యూస్( జులై 10 2025**

9 10 2025 ఈరోజు దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా కొత్తగూడ మండల కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమైక్య, ఐఎఫ్టియు, అంగన్వాడి, ఆశ వర్కర్స్, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ సంఘం , అఖిల భారత రైతు సంఘం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఏఐఎఫ్టియు, టి యు సి ఐ, టిఆర్ఎస్, పార్టీల మరియు సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించి కొత్తగూడ అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో చేసి తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ వర్కర్స్ సంఘం ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న అధ్యక్షతన గ్రూప్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఇ శ్రీశైలం, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు, ఏఐఎఫ్టియు, సిపిఐ ఎంఎల్, బుర్ర ఆనంద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, టి యు సి ఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులుపూనెం ప్రభాకర్ లు పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే లేబర్ కోడ్స్ ను ప్రతిఘటించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీమ్స్ వర్కర్ల క్రమబద్ధీకరణ కోసం ఉద్యమించాలని, కనీస



వేతనం నెలకు 26,000 ఇచ్చి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని వెంటనే ఆపాలని, 8 గంటల పని దినాన్ని పరిరక్షించుకోవాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత పిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించి, దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 282 జీవోను కార్మికులు 10 గంటలు పని చేసే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి పంచాయతీ కార్మికులకు విధించిన 51 జీవోను రద్దు చేసి కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ




గ్రామపంచాయతీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న, మోటర్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు భూక్యారామ్ సింగ్, పి వై యల్ మండల కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, టిఆర్ఎస్ పార్టీ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి బానోత్ జవహర్లాల్ నెహ్రూ గ్రామపంచాయతీ కార్మికులు రమణయ్య రమేష్ సాంబయ్య శ్రీను వేణు మల్లక్క చారి ధర్మయ్య ధర్మారావు నరేష సారక్క నారాయణ సారక్క ఆశావర్కర్లు అరుణ పున్ని లక్ష్మి సుమలత సుజాత కల్తీ లలిత అంగన్వాడి టీచర్లు ఆయాలు కాంతమ్మ వెంకటలక్ష్మి చంద్రకళ సోమలక్ష్మి, సరిత, లక్ష్మి, తిరుపతమ్మ, శ్రీలత, యాకమ్మ, లక్ష్మి, సరోజన, వెంకటమ్మ, కొత్తగూడసర్కిల్ నుండి సమ్మక్క, స్వప్న, రేవతి, బుచ్చమ్మ, జయసుధ, రాధా, ఎం శ్రీలత, కే నాగమణి, కే విజయ, నీలమ్మ, గ్రామపంచాయతీ గంగారం మండల కార్మికులు హైమద్ పాషా శ్రీకళ , సమ్మయ్య మల్లేష్, పూనం రవికుమార్, , రవి, తదితరులు పాల్గొన్నారు.

# సి ఐ టి యు. అంగన్వాడీ టీచర్లు ఆధ్వర్యంలో ఎం ఆర్ ఓ వినతిపత్రం.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**

తాడిపత్రి పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 పాత కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ బిల్లులను ప్రవేశపెట్టిన దానిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా తాడిపత్రిలో అంగన్వాడి వర్కర్లు, ఆశ వర్కర్లు, సివిల్ సప్లై హమాలీలు, సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులు, బీడీ కార్మికులు పాల్గొన్నారు. సందర్భంగా అశోక్ పిల్లర్ సర్కిల్ వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో ఆఫీసు వద్ద బహిరంగ సభ నిర్వహించారు. సభలో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జి. ఓబుల్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ బిల్లులను ప్రవేశపెట్టి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తోందని విమర్శించారు. అదానీ, అంబానీల వంటి బడా కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ కార్మికుల హక్కులను ఖూనీ చేస్తోందని తెలిపారు. టిడిపి, వైసిపి పార్టీలు







బిజెపి విధానాలకు వత్తాసు పలుకుతున్నాయని ఎద్దేవా చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో కార్మికులను నడ్డి విరిచేలా శ్రమింపజేసి కార్పొరేట్ శక్తులు లాభపడుతున్నాయని ఆరోపించారు. పాత కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, లేకపోతే రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మికుల ముఖ్యమైన డిమాండ్లు: లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, సమాన పనికి సమాన వేతనం కల్పించాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి, స్కీం వర్కర్లను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరసింహారెడ్డి, ఉమా గౌడ్, రమాదేవి, జ్యోతులత, హనుమంత్ రెడ్డి, కవిత, కెవిపిఎస్ నాయకులు రామ్మోహన్, అంగన్వాడీ సెక్టార్ నాయకులు శంకరమ్మ, గోవిందమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు లలిత, రాజేశ్వరి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు శంకర్, సూరి, సత్యసాయి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు అనేక మంది కార్మికులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కొత్తగా

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై.10**



మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో 8 సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యాయని, పనులు ముమ్మరంగా జరుగుతున్నాయాని పి.విజేందర్ రెడ్డి సూపెరింటెండింగ్ ఇంజనీర్ నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు . డిమాండ్ కు అనుగుణంగా అవసరం ఉన్న మేరకు కొత్తగా సబ్ స్టేషన్ లు నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఎటువంటి లోవోల్టేజ్ సమస్య ఉండదని సమర్థవంతంగా విద్యుత్ పంపిణీ మరింత మెరుగుపడుతుందని వివరించారు . మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా కొత్తసబ్ స్టేషన్ ల రాకతో రైతులకు, వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు . పొడవాటి ఫీడర్లు ఉండవని , ఫీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు . ఉన్న సబ్ స్టేషన్ల పై లోడ్ భారం తగ్గుతుందని, తద్వారా మెరుగైన, నిరంతరాయ సరఫరా అందించగలుగుతామని చెప్పారు . నిరంతరం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను తీర్చడానికి, ఈ నూతన సబ్ స్టేషన్ లు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.ఈ నూతన సబ్ స్టేషన్ ల వలన, నూతన వ్యవసాయ కనెక్షన్ లు త్వరిత గతిన మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని తెలియచేశారు. సాగు, గృహ, వాణిజ్య అవసరాల కోసం, వినియోగదారులకు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి కొత్త సబ్ స్టేషన్ లు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఇందులో ఎస్ సి ఎ డి ఎ అనుసంధానం వంటి ఆధునిక సాంకేతికతను అమలు చేయడం జరుగుతుందని , రియల్ టైం ఫీడర్ మానిటర్ ఉంటుందని , విద్యుత్ సంబంధిత పూర్తి సమాచారం తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

# జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన జనగాం పాండు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.10)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



ఇటీవల మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫామ్ హౌస్ లో ప్రమాదవశాత్తు కాలుజారి పడి,ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జనగాం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని బుధవారం రోజున మోహినాబాద్ లోని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించిన భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు.వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాదారం రాము కుమార్,పట్టణ నాయకులు సిరిపంగ సుభాష్,భువనగిరి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లపాటి రవికుమార్ పాల్గొన్నారు.వారు త్వరగా కోలుకోవాలని,ప్రజా క్షేత్రంలో త్వరగా అడుగుపెట్టలని యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని జనగాం పాండు వేడుకున్నారు.

# మైనంపల్లి చేతుల మీదగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత..

**మల్కాజిగిరి జనసముద్రంన్యూస్ జూలై 9**



మల్కాజిగిరి నియోజవర్గం, మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కి చెందిన శ్రీనివాస్ చారికి మంజూరైన 21000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదగా శ్రీనివాస్ చారికి చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ చారి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు మంద భాస్కర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో జాతీయ కార్మికసంఘాల దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె పిలుపుకుసంపూర్ణ మద్దతు ఇస్తూ బిజెపియేతర పక్షాలు భారీ ర్యాలీ నిర్వహణ జయప్రదం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 09,**



కేంద్ర ప్రభుత్వం 4 గు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక విధానాలు విడనాడాలని,ఉపాధిహామీ పథకం పట్టణాలకు విస్తరించాలని లోగడ ఉన్న కార్మిక చట్టాలను తిరిగి ప్రవేశ పెట్టాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణ ఆపాలని, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్ధతుధర చట్టం చేయాలని, కనీస వేతనం రు 26,000/-గా నిర్ణయించాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఫిక్సడ్ టర్మ్ తదితర ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని 8ది గంటలకు బదులు 10ది గంటల పని విధానం ప్రవేశపెడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 282 జీవో తేది 05/07 25 ను వెంటనే ఉపసంహారించుకోవాలని ఆయా పార్టీల నాయకులు డిమాండ్ చేస్తూ మాట్లాడారు అవే డిమాండ్సను ప్రదర్శకులు ప్రదర్శనలో నినా దలిచ్చారు. కార్మికులు, రైతులు,కూలీలు వ్యవసాయకార్మికులు, గుమస్తాలు,ఉద్యోగ సంఘాలు తదితరులు తమ ఈ డిమాండ్స్ నెరవేర్చుకోవటానికి ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు కార్యక్రమ జయప్రదం చేసిన వారందరికి సీపీఎం మారేమల్ల గోపాలరావు సిపిఐ బెజవాడ రవిబాబు టీడీపీ మల్లాది హనుమంతరావు కాంగ్రెస్ సూరం శెట్టి కిషోర్ కిషోర్ తదితరులు కృత్షతలు తెలియ జేశారు

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 09,**

అందరికీ సుపరిచితులు మధిర వాస్తవ్యులు.. శ్రీ మట్టూరి రాజా గారి పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోనీ మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులు ధర్మపత్ని కృష్ణకుమారి మరియు కుమారులు దుర్గ శ్రీనివాస్ అరవింద్ చౌదరి మరియు స్నేహితులు.. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న శ్రీ మట్టూరి రాజా గారికి అభినందనలు తెలియజేస్తూ .. అన్నదానం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు మరియు వారి స్నేహితులు గణేష్, రాజీ, నాగరాజు, పురుషోత్తం గార్లకు ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.. ఆర్ కే ఫౌండేషన్ 7702649709.



# కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

- రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.10) జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-





కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తక్షణం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని,ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేశారు.బుధవారం రోజున కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన వందలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి భువనగిరి చౌరస్తాలో రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించిన, అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు, స్కీం వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు.సమాన పనికి సమాన వేతనం అమలు చేసి నెలవారి కనీస పెన్షన్ రూ. 9 అందించాలని డిమాండ్ చేశారు.అన్ని వర్గాలకు సామాజిక భద్రత కల్పించాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకాన్నిపునరుద్ధరించాలని, జాతీయ పెన్షన్ పథకం,ఏకీకృత పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని అన్నారు. బోనస్, ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపులకు సంబంధించిన పరిమితులన్నింటినీ తొలగించాలనీ, గ్రాట్యుటీ పరిమాణాన్ని పెంచాలని కోరారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలకు దరఖాస్తు చేసిన 45 రోజుల్లో రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలను నియంత్రించి ఆహారం, మందులు, వ్యవసాయ వనరులు, యంత్రాలు వంటి అత్యవసర వస్తువులపై జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పెట్రోలియం ఉత్పత్తులు,వంట గ్యాస్ పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని గణనీయంగా తగ్గించాలని,ఆహార భద్రతకు హామీ ఇచ్చి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పర్చాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని అన్నారు.ఎరువులు,విద్యుత్ సబ్సిడీలపై రైతులకు చట్టపరమైన హామీ ఇవ్వాలని అన్నారు.సమగ్ర రుణ మాఫీ, పంట బీమా పథకాలు అమలు చేయాలని,చారిత్రిక రైతుల ఆందోళనను నిలిపివేసిన సమయంలో ఎస్కే ఎమ్కు కు కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని,విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో పెట్టాలని,అందరికీ ఉచిత విద్యా, వైద్యం,నీరు,గృహవసతి అందించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాద్,విష్ణు,రైతు సంఘం నాయకులు పగిళ్ల లింగారెడ్డి,సిఐటియు పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి,డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక జగన్,మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటమ్మ, అంజమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబు, స్వామి, శంకర్, ఉపేందర్, అంగన్వాడి ఉద్యోగులు వసంత, పారిజాత, శోభ, కవిత, భవన నిర్మాణ సంఘం నాయకులు లింగయ్య, నరేష్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు సత్తయ్య, ధనుంజయ, ఎస్ఎఫ్ఐ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, సిఐటియు నాయకులు బుగ్గ లక్ష్మయ్య, గూడూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ లో సమ్మె సక్సెస్ - సమ్మె సందర్భంగా ప్రదర్శన,రాస్తారోకో

- నాలుగు లేబర్ కోడ్స్,నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి
- పని గంటలను పెంచే జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలి
- కనీస వేతనం 26,000 నిర్ణయించాలి
- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.10) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-






కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్,నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని,పని గంటలను పెంచే జీవో నెంబర్ 282 ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని,కనీస వేతనం 26,000 నిర్ణయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం రోజున బీబీనగర్ లో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తా నుండి పోచంపల్లి రోడ్డు చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించి రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు,యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులను నయా బానిసలుగా మార్చుతుందని వెంటనే వాటిని రద్దు చేసి,పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దని అన్నారు.ధరల పైన నియంత్రణ పెంచి నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని అన్నారు. పార్లమెంట్ లో కనీస మద్దతుధరకు చట్టం చేయాలని అన్నారు. సహజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టొద్దని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని,అందుకు బడ్జెట్లో నిధులు పెంచి ఉపాధి హామీ కార్మికులకు కొనుగోలు శక్తి పెంచాలని అన్నారు.విద్యను కాషాయకరణ చేయకుండా పాఠ్యాంశాలలో శాస్త్రీయమైన విధానాలను పొందుపరచాలన్నారు. మహిళలు, దళితులు, గిరిజనులు, మైనార్టీల పైన దాడులు, హత్యలు, అత్యాచారాలు ఈ బీజేపీ ప్రభుత్వ హయాంలో పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయడం కోసం కులం, మతం, ప్రాంతం, భాష పేరుతో సెంటిమెంటు రాజకీయాలు రెచ్చగొడుతూ ఇదేచ్ఛగా శ్రమదోపిడికి కావలసిన నిర్ణయాలను చేస్తూ కార్పొరేటులకు ఊడిగం చేస్తుందన్నారు. పది, పదిహేను సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల జీవోలను తక్షణమే సవరించాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గాడి శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు కందాడి దేవేందర్ రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు ఎరుకలి బిక్షపతి, చింతల సుబ్బారెడ్డి, పాండు,గడ్డం ఈశ్వర్,పొట్ట యాదమ్మ, %శ్రీ%పాశం బాలయ్య,మంద యాదగిరి, సిలువేరు రమేష్, పలుగుల మునీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, అంజయ్య, బాలరాజు, షాహిదా, శారద, శోభ, అరుణ, రాధిక, పద్మ, అంజమ్మ, మైసమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను కట్టు బానిసలుగా మార్చడమే లేబర్ కోడ్ లు,

- సమ్మెతో మోడీ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి,

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 09,




జీవో 282 ను వెంటనే ఉపసంహరించుకోవాలి , పలు ప్రజా సంఘాలతో ర్యాలీ సమ్మె విజయవంతం, తహసిల్దార్ కి షరతులతో కూడిన వినతిపత్రం, అఖిలభారత సార్వత్రిక సమ్మె దేశ కార్మికుల న్యాయమైన హక్కులను కాపాడేందుకేనని లేబర్ కోడ్ ల వలన కార్మికులను కట్టు బానిసలుగా మార్చడం కోసమే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య విమర్శించారు. అంగన్వాడి,ఆశా, గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు రైతు సంఘం వృత్తి సంఘం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ సిఐటియు తదితర రంగాలకు సంబంధించిన అసంఘటిత కార్మికులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు. మండల కేంద్రమైన రింగ్ సెంటర్ నందు సమ్మెను చేపట్టారు. అక్కడి నుండి గాంధీ బొమ్మ సెంటర్ రైల్వే స్టేషన్ మీదగా తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద 10 గంటల పని విధానానికి సంబంధించిన జీవో నెంబర్ 282 తక్షణమే రద్దు చేయాలని నినదించారు. అనంతరం తహసిల్దార్ మన్నే ఉషా శారద కు షరతుకులతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు సగుర్తి సంజీవరావు అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తుందని కార్మికుల సంక్షేమపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. దేశాన్ని విధ్వంసకర పాలన నుండి ప్రజలను రక్షించడానికి సార్వత్రిక సమ్మె గొప్ప శక్తినిస్తుందని కార్మిక సంఘాలు మునుముందు జరగబోయే పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కార్మికుల హక్కులను సాధించేందుకు ప్రతి కార్మికుడు కంకణం కట్టుకొని ముందుకు కొనసాగాలని అప్పుడే ప్రభుత్వాలు కార్మిక లోకానికి తలవంచుతాయని అసంఘటిత కార్మికుల ఒక్కటై వేయి వేయి కలుపుకుంటూ కథన రంగంలో కదం తొక్కాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల యూనియన్ నాయకులు అంగన్వాడి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణకుమారి, మాధవి, ఆశ కార్యకర్తల నాయకులు సుధారాణి మధ్యాహ్న భోజన నాయకులు గ్రామపంచాయతీ కార్మికులు గంతాల నాగేశ్వరరావు, రవీంద్ర వృత్తి సంఘాల జిల్లా నాయకులు గౌర్రాజు రాములు పలు సంఘాల నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, గామాసు జోగయ్య, నాగులవంచ వెంకట్రామయ్య, దూదిగం బసవయ్య, బేతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.10) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల పరిధిలోని రావిపహడ్ తండాకు చెందిన యువకుడు బానోతు నరేష్ నాయక్ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మృతుడు నరేష్ నివాసానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుంటిపల్లి లక్ష్మీనారాయణ మరియు బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# శస్త్ర పబ్లిక్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

- అలరించిన విద్యార్థుల వేషధారణలు, నృత్యాలు
- పిల్లల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు దోహదపడుతాయి..
- పాఠశాల డైరెక్టర్ వేణుమాధవ్

జనసముద్రం న్యూస్ జూలై 10 హుజూరాబాద్



ప్రకృతినే పరమాత్మగా భావించే సనాతన ధర్మంలో ప్రకృతి ఆరాధనకు నిర్దిష్టమైన సంప్రదాయాలు సువ్యవస్థితమయ్యాయి. ఆ సంవిధానంలోనిదే ఆషాఢ మాసం బోనాలు.. అమ్మ ఇచ్చే అనుగ్రహ ఫలితాల్ని బట్టి జానపదులు శక్తిరూపాలకు పేర్లు నిర్ణయించుకున్నారు. ఈ శక్తిమాతలకు ఆషాఢంలో సభక్తికంగా ఆహారపదార్థాల్ని నివేదించే సంప్రదాయం బోనాల వేడుకగా తెలంగాణలో స్థిరపడింది.. అందులో భాగంగానే హుజురాబాద్ విద్యానగర్ లోని శస్త్ర పబ్లిక్ పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణను రంగ వల్లులు, పూలతో అందంగా అలంకరించారు. విద్యార్థులు బోనం కుండలను ఇంటి వద్దనే అందంగా అలంకరించుకొని పాఠశాలకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వేణుమాధవ్ మాట్లాడుతూ, పిల్లల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు దోహదపడుతాయని తెలిపారు. పంచభూతాలను గ్రామదేవతలుగా భావించుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం వెనుక దాగి ఉన్న శాస్త్రీయ విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ సంగీత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో అలరించిన గోరింటాకు సంబరాలు.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )



ఆషాడ మాసం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గోరింటాకు సంబరాలు ఎంతగానో అలరించాయి. మన సాంప్రదాయం ప్రకారం ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకుంటే ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని, వర్షాకాలం ప్రారంభంలో వచ్చే వ్యాధులను తట్టుకునే శక్తి ఉంటుందని కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం అధిక సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసిన చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ నిజమైన లబ్ధిదారులకు అందజేయాలి

- మహిళ కాంగ్రెస్ పార్టీ చెన్నూరు వి జయలక్ష్మి

మహబూబబాద్ జిల్లా లోకల్ గైడ్ తెలంగాణ న్యూస్ జులై 10



మహబూబబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసిన చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ నిజమైన లబ్ధిదారులకు అందజేయాలని ఒక లక్ష్యంతోటి ముందుకు వస్తున్న మన నాయకుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభకు మన మంత్రులు వర్యులు తరలి వచ్చిన తరుణంలో ప్రజల అభిమానాలను పొందిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేదల పెన్నిధి మనసున్న మహారాజ్ పొంగులేటి శ్రీనివాసు రెడ్డి మంత్రి కొండా సురేఖ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రివర్యులు సిస్ని సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారులు మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మన పార్లమెంటు సభ్యుడు కల్లాకపటం లేని నాయకుడు ఎంపీ బలరాం నాయక్ డోర్నకల్ శాసనసభ్యుడు స్పీకర్ ప్రభుత్వం విప్ మనసున్న మహారాజ్ డాక్టర్ రామచంద్ర నాయక్ మహబూబాద్ జిల్లా మన శాసనసభ్యులు మన ప్రియతమ నాయకుడు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడానికి వచ్చిన మన నాయకుడు డాక్టర్ భూక్య మురళి నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు కాంగ్రెస్ పార్టీకి తన జీవితం అంకితం చేసిన చరిత్ర కలిగిన నాయకుడు చిన్న పెద్దవాన్ని తేడా లేకుండా ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ చిరునవ్వుతో పలకరించి గొప్ప మనసున్న మహనీయుడు మన జిల్లా బాస్ జేన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీకాంత్ రెడ్డి ఆదివాసీ ఆల్ ఇండియా చైర్మెన్ తేజావత్ బెల్లయ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు సభ ని విజయవంతం చేయడానికి వచ్చిన అందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్న.

# రీయింబర్స్మెంట్ ఫీజులను విడుదల చేయాలి.

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు...
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్.

**మహాబూబాబాద్ జిల్లా లోకల్ గైడ్ తెలంగాణ న్యూస్ జూలై 10**

మహాబూబాబాద్ జిల్లా లో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ ఫీజు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని మహబూబాబాద్ జిల్లా సిపిఐ ఎంఎల్




న్యూడెమోక్రసీ కార్యాలయంలో పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ ఫీజు బకాయి విషయంలో స్పందించకుండా విద్యార్థులకు మొండిచేయి చూపిస్తుందని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ అన్నారు. గత 3 సంవత్సరాల నుంచి విద్యార్థులకు రావాల్సిన ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన రియంబర్స్మెంట్ ఫీజును, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవా, జీవన్, శేశు కుమార్, హెూమ్ జి, ఉదయ్, బాలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ బంద్ విజయవంతం

- సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్

**జనసముద్రం న్యూస్ జులై 10 ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల సిపిఐ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ దేశవ్యాప్త సమ్మె బంద్ విజయవంతం అయిందని ఒక ప్రకటనలో తెలియజేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి కార్పోరేట్లకు లక్షల కోట్లు దోచుపెడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి కార్మికులు అనుభవిస్తున్న హక్కుల్ని కాలరాసి పెడుతుంది. కార్మికుల సమ్మె చేసే హక్కు 8 గంటల పని దినాన్ని, యూనియన్ పెట్టుకునే హక్కుల్ని రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తుంది. దేశంలోని యావత్



కార్మిక వర్గ కమ్యూనిస్టు పార్టీలు మోడీ కార్మిక వ్యతిరేక విధానాన్ని ఖండిస్తున్నాయి. అందులో భాగంగానే నేడు అనగా 9,7,2025 బుధవారం నాడు దేశవ్యాప్త సమ్మె కోసం పిలుపునిచ్చాయి. కార్మికులు సంవత్సరాల తరబడి అనుభవిస్తున్న హక్కులను కొనసాగించాలి అని నినాదిస్తూ, ఈ సమ్మెను విజయవంతం చేయడానికి కార్మిక కమ్యూనిస్టు పార్టీలు ఈ బందులో భాగం పంచుకున్నాయి. అందులో భాగంగానే ఎల్కతుర్తి మండల కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ తదితర ప్రాంతాలలో బందును విజయవంతం చేయుటకు సిపిఐ కార్యకర్తలు మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ నేతృత్వంలో ప్రచారం చేస్తూ వ్యాపారస్తులు ఆటో కార్మికులను బందు పాటించాలని కోరడమైనది, అందుకు వారు సహకరిస్తూ బంద్ పాటించారు. ఎల్కతుర్తి బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, సహకార బ్యాంకులో బంద్ పాటించాయి, ఇందులో పాల్గొన్న వారు రైతు సంఘం ఎల్కతుర్తి మండల కార్యదర్శి గొట్టేముక్కుల మనోహర్రావు, ఎల్కతుర్తి గ్రామ సిపిఐ కార్యదర్శి వేముల కృష్ణారావు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తండా మొండయ్య, బీర్కూరు తులసిరామ్, భవన నిర్మాణ కూలీల సంఘం అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య, ఎర్ర ప్రకాష్, పర్లపల్లి తిరుపతి, తదితరులు పాల్గొని శనిగరపు రాజ్ కుమార్ నాయకత్వంలో ఎల్కతుర్తి తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి: పల్లా నరసింహారెడ్డి

**జన సముద్రం న్యూస్ జులై 10 నల్గొండ జిల్లా.దేవరకొండ**

కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె దేవరకొండ నియోజకవర్గం కేంద్రంలో సిపిఐ ప్రజాసంఘాలు ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నర్సింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను 29 కార్మిక చట్టాలను పూర్తిగా తొలగించి నాలుగు కోడులుగా తీసుకువచ్చిందని ఇది కార్మికులకు పూర్తిగా వ్యతిరేకమని భారతదేశానికి స్వాతంత్రము రాకపూర్వమే 1926 కార్మిక సంఘాలు పెట్టుకునే చట్టం సాధించుకోవడం జరిగిందని 1936 వేతనాలు చెల్లింపుల చట్టం 1948 కనీస వేతనాల చట్టం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు ఉరితాడు లాగా చేశారని






ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి రైల్వే డిఫెన్స్ ఇస్రో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లాంటి సంస్థలను ఆదానీ అంబానీ లాంటి బడా కార్పోరేట్ శక్తులకు అప్పచెబుతున్నారని కనీస వేతన చట్టాలు అమలు చేయకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా దేశంలో 40 మూడు కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఉన్నారని వారికి సామాజిక భద్రత సంక్షేమ చట్టాలు లేవని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాల పైన ముమ్ముందు మరింత పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు సిపిఐ మండల కార్యదర్శి దీప సుదర్శన్ రెడ్డి ఉప్పునూతల వెంకటయ్య గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి కుంభం జయరాములు జూలూరి వెంకట రాములు పళ్ళ రంగారెడ్డి మైనుద్దీన్ నీల వెంకటయ్య జూలూరు జ్యోతిబసుఅలమూరు మల్లయ్య రామేశ్వరమ్మ శారద దేవరాజ్ వీరయ్య వెంగలయ్య మహేష్ హరి చరణ్ రెడ్డి భార్యలు గోవర్ధన్ యాదయ్య అయోధ్య వెంకటమ్మ శివకుమార్ అరవిందు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రిలో లింగ నిర్ధారణ మరియు అబార్షన్లు చేసిన నేరస్థులను కఠినంగా శిక్షించాలి

- నేరస్తులను విడుదల చేసినందుకు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన,రాస్తారోకో

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.10) జనసముద్రం న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మంగళవారం రోజున ప్రైవేట్ ఆస్పత్రిలో లింగ నిర్ధారణ మరియు అబార్షన్లు చేసిన ఘటనలో నేరస్తులను వెంటనే విడుదల చేసినందుకు నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించి,నిందితులకు వెంటనే శిక్షపడేలా చెయ్యాలని,ఇలాంటి సంఘటనలు పట్టణంలో మళ్లీ జరగకుండా చూడాలని నిందితులను కఠినంగా శిక్షించాలని,నిందితులను కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు భువనగిరి ఎమ్మెల్యే కాపాడడం జరిగిందని ఆరోపిస్తూ నిరసన తెలపడం జరిగింది.ఇలాంటి చర్యలు మరి ఒక్కసారి జరగకుండా చూడాలని ఇలాంటి సంఘటనలు మరి ఒక్కసారి జరిగితే బిఆర్ఎస్ పార్టీ రానున్న రోజులలో పోరాటం చేస్తుందని హెచ్చరించడం జరిగింది.అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డిని కలిసి ఇలా కొన్ని ప్రైవేటు




ఆసుపత్రులలో లింగ నిర్ధారణ మరియు అబార్షన్లు చేయడం జరుగుతుంది.కావున ఆసుపత్రులను కలెక్టర్ మరియు మీరు డిహెచ్ఎంఓ లు పరిశీలించి,అలాంటి ఆసుపత్రులపై తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి,రచ్చ శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపీపీలు అతికిం లక్ష్మీనారాయణ గౌడ్,సూరపల్లి రమేష్,మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్,నాయకులు ఇట్టబోయిన గోపాల్, కుశంగల రాజు, బర్రె రమేష్, తాడూరు బిక్షపతి,దొడ్డికాడి భగత్,కంచి మల్లయ్య,ఎక్బాల్ చౌదరి,బబ్లు,కాజం,కస్తూరి పాండు, ఇస్మాయిల్, ముజీబ్, అంజద్, రహీం, రత్నపురం పద్మ, ఇటబోయిన పావని, వనజ, అశోక్, సిల్వేరు మధు ,ప్రవీణ్, పెంట నితీష్, నాగారం సూరజ్, చిన్న, షాగంటి నరసింహ, నాగరాజు, మనీష్, ఆమీర్, వినోద్, పవన్, పాండు ,సైదులు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో 14వ ప్రపంచ వయోధికుల వేధింపుల అవగాహన, నివారణ సమావేశం..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్స్ లో తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన. 14వ ప్రపంచ వయోధికుల వేధింపుల అవగాహన, నివారణ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు.

## వేములపల్లి లో వన్యప్రాణుల మాంసాన్ని విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**జన సముద్రం న్యూస్ జూలై 10.నల్గొండజిల్లా. వేములపల్లి**



వేములపల్లిలో వన్యప్రాణుల మాంసాన్ని విక్రయిస్తున్న నరేష్ మార్చిలో కేసు నమోదు చేసిన వేములపల్లి పోలీసులు కేసు నమోదు అయినప్పటి నుంచి పరారీలో నిందితుడు నరేష్ ను ఎట్టకేలకు అరెస్ట్ చేసిన వేములపల్లి పోలీసులు నిందితుడు వద్ద నుండి రెండు ఎయిర్ గన్స్,కత్తులు,వేటకు ఉపయోగించే ఉచ్చులు స్వాధీనం చేసుకున్నారు కేసు చేదించిన సీఐ, ఎస్ఐ లను అభినందించిన మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు

## కరీంనగర్లో మహిళ మెడలోని పుస్తెలతాడు చోరీ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్, జూలై 10**

కరీంనగర్ పట్టణంలోని మారుతి నగర్లో బుధవారం ఉదయం మహిళపై దుండగులు దాడి చేసి మెడలోని పుస్తెలతాడును అపహరించారు. బాధితురాలు స్వరూప ఇచ్చిన సమాచారం ప్రకారం, గుర్తు తెలియని వ్యక్తి ఆమెను బెదిరించి బలవంతంగా పుస్తెలతాడును తీసుకెళ్లినట్లు వెల్లడించారు. స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్ను పరిశీలిస్తూ దర్యాప్తు చేపట్టారు. సంఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో 4 గోల్డ్ మెడల్స్ సాధించిన జగిత్యాల విద్యార్థిని

**జగిత్యాల జులై జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**




జగిత్యాల పట్టణంలోని తారకరామ నగర్ కి చెందిన నేరెళ్ల సింధుకృష్ణ కాకతీయ యూనివర్సిటీ నుండి పీజిఎంఏ ఎకనామిక్స్ విభాగంలో 4 గోల్డ్ మెడల్స్ సాధించింది కాకతీయ యూనివర్సిటీలో 2019 లో పీజీ పూర్తి చేసిన సింధుకృష్ణ యూనివర్సిటీ టాపర్ గా నిలిచింది.దానితో పాటు ఎకనామిక్స్ విభాగంలో 3 వేరు వేరు అంశాలలో తను చేసిన పరిశోధనకు గాను 3 గోల్డ్ మెడల్స్ సాధించింది.తమ కూతురు గోల్డ్ మెడల్స్ సాధించడం పట్ల సింధు తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు.నిన్న జరిగిన కాకతీయ యూనివర్సిటీ 23 వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ అందుకున్నారు.సింధు కృష్ణను ధర్మశాస్త్ర అకాడెమి డైరెక్టర్ స్వరాజ్ కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

## 75 ఏళ్ల రాజ్యాంగ ప్రస్థానంపై టీపీసీసీ నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

**ఖానాపూర్ నియోజక వర్గం జన సముద్రం న్యూస్ జూలై 10**




ఉట్నూర్: హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో "75 ఏళ్ల రాజ్యాంగ ప్రస్థానం" పై టీపీసీసీ సంవిధాన్ బచావో కమిటీ చైర్మన్ డా. వినయ్ కుమార్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సంవిధాన్ బచావో రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆత్రం సుగుణక్క హాజరయ్యారు.టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్, విశ్రాంత జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రొ.హరగోపాల్, సామాజికవేత్త శాంతాసిన్హా, మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో సోషలిజం, సెక్యులరిజం, రాజ్యాంగ రూపకల్పన, దాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై చర్చించారు.

## పుట్టినరోజు వేడుకల్లోమంత్రి సీతక్కకు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన హి రేకర్ శ్రీనివాస్..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**




మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన హేరే కార్ శ్రీను. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ. శీతక్క గారికి జన్మదిన సందర్భంగా ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో వారి నివాసంలో కలిసి పూల బొకే శాలువాతో శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హేరే కార్ శ్రీను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతక్క గారికి సమ్మక్క సారక్క యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి కృపాకటాక్షాలు ఉండి ఇలాంటి పుట్టినరోజులు మరో ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఎండి కరీం సుబ్బురు సిద్దేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టి ఇంచార్జీని కలిసిన బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



నామినేటెడ్ పదవులపై దృష్టి సారించి సీనియర్ నాయకులకు న్యాయం చేయాలి ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ ను కలిసి సన్మానించిన బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్.. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ నీ బుధవారం బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన నూతనంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జీగా నియమితులవ్వడంతో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేసిన నేతలను గుర్తించి వారికి నామినేటెడ్ పదవుల్లో,పార్టీ పదువులో న్యాయం చేయాలని కోరారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



**చింతపల్లి జులై 09(జనసముద్రం న్యూస్)**
చింతపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజు కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య,ఉడుగుండ్ల రాములు మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తున్నది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు.గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు.కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె హక్కు లేబర్ కోడ్ ల ద్వారా కాలరాయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేశారని విమర్శించారు. కులం,మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికోద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తుందని తెలియజేశారు.మోదీ అధికారంలోకి వచ్చిన నుండి కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు.ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని రైతు పండించిన పంటకు కేంద్రం గిట్టుబాటు ధర చట్టం చేయాలని ఉపాధి హామీ పనుల్లో కార్మికులకు కనీసం రోజు కూలి 600 రూపాయలను నిర్ణయించాలని ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలని అన్నారు.ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ప్రత్యేక గ్రాండ్ ద్వారా వేతనాలు ఇవ్వాలని ఐకెపి వివోఎ సమస్యలు పరిష్కరించి కనీస వేతనం ప్రతి కార్మికులకు 26,000 ఇవ్వాలని మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి కనీస వేతనం అమలు చేయాలని సంగటి తరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు,భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వెల్ఫేర్ కార్డులను వెంటనే విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న క్లైమ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ప్రతి కార్మికునికి ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, ఉడు గుండ్ల రాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పోలే యాదయ్య. సిఐటియు మండల కన్వీనర్ ఎండి సర్దార్. రైతు సంఘం నాయకులు కడారి బాలయ్య, ప్రజా సంఘాల నాయకులు బచ్చనబోయిన వెంకటయ్య. ఏర్పుల మైబు. పోలే జంగయ్య. పట్నం ఎల్లయ్య. మందుమూల దాసు. డెంకల్ రత్నయ్య. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి






- **ఆర్డీవో ఎం కృష్ణారెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.10)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**
విద్యార్థి దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో )ఎం కృష్ణారెడ్డి అన్నారు.బుధవారం రోజున జీనియస్ పాఠశాలలో జరిగిన ఇన్వెస్ట్ చర్ సెర్మని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.పాఠశాలలో విద్యార్థుల ఓటింగ్ ద్వారా ఎన్నికైన స్కూల్ హెడ్బాయ్ హెడ్ గల్ మరియు స్కూల్ కెప్టెన్ వైస్ కెప్టెన్లకు సాచెసు మరియు బ్యాడ్జెస్ అందజేసి ఎన్నికైన విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా సేవ చేయాలని అన్నారు.విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.అదేవిధంగా విద్యార్థులు చెడు మార్గాన్ని కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకున్నప్పుడే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని అన్నారు.విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి జిల్లా మరియు ప్రాంత ప్రజలకు మంచి విద్యను అందించాలని,ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం అన్ని వసతులతో విద్యను అందిస్తున్నందుకు వారిని అభినందించారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మా పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులతో పాటు విద్యను అందిస్తూ,అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని అన్నారుకార్యక్రమం అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మరియు డైరెక్టర్ తోట శ్రీధర్ ముఖ్యఅతిథి (ఆర్ డి ఓ) ఎం కృష్ణారెడ్డి మరియు విశిష్ట అతిథి మందడి ఉపేందర్ రెడ్డి లను శాలువాతో సన్మానించి జ్ఞాపకలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తోట శ్రీధర్,ప్రిన్సిపల్ బి స్వర్ణలత,వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్,ఏవో జి రవి,పిఈటి లు కే శ్రీకాంత్,కే కృష్ణకుమార్,రమేష్ మరియు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు గ్రామాల శంకుస్థాపన చేసిన కుంభం...



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
భువనగిరి నియోజవర్గంలోని పోచంపల్లి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి హెచ్ఎండిఏ ఎంజీఎస్ సిఆర్ఎఫ్ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి పనులకు శంకుస్తాపన చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దేష్ ముఖి గ్రామంలో సి ఆర్ ఆర్ ఎస్ ఈ పి నిధులు 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు, హెచ్ఎండీఏ నిధుల ద్వారా మంజూరైన 40 లక్షల రూపాయలతో పిలాయిపల్లి గ్రామంలో పర్యటించి ఎంజీఎన్ఆర్ఇజిఎస్ 10లక్షల రూపాయలతో, ఎస్సీ ఎస్డీఫ్ 25లక్షల రూపాయలతో , ఎస్సీ కమ్యూనిటి హాల్ 5లక్షల రూపాయలతో, బిసి కమ్యూనిటి హాల్ 7.5లక్షల రూపాయలతో, హెచ్ఎండీఏ 65లక్షల రూపాయలతో మొత్తం 1 కోటి 12.5 లక్షల రూపాయలతో జగత్పల్లి గ్రామంలో పర్యటించి నా ఎంజీఎన్ఆర్ఇజిఎస్ 10లక్షల రూపాయలతో, ఎస్సీ ఎస్డీఫ్ 10లక్షల రూపాయలతో, హెచ్ఎండీఏ 40లక్షల రూపాయలతో మొత్తం 60 లక్షల రూపాయలతో పెద్దగూడెం గ్రామంలో పర్యటించి ఎంజీఎంఆర్ఈజీఎస్ 10లక్షల రూపాయలతో, ఎస్సీ ఎస్డీఫ్ 5 లక్షల రూపాయలతో, గౌడ్ కమ్యూనిటి హాల్ కు 4 లక్షల రూపాయలతో, హెచ్ఎండీఏ 45 లక్షల రూపాయలతో, ఆర్డబ్ల్యూఎస్ %ూ% 2.40 లక్షల రూపాయలతో మొత్తం 66.40 లక్షల రూపాయలతో పోచంపల్లి పట్టణం 5వ వార్డులో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులతో పార్కు నిర్మాణానికి 70లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్తాపన చేసారు. అనంతరం వనహెూత్సవంలో పాల్గోని మొక్కలు నాటారు...

# చించోడ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పలకలు వాటర్ బాటిల్ ల పంపిణీ.







**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**
పంపిణీ చేసిన జాతీయ మానవ హక్కుల నేర నియంత్రణ సంస్థ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం చించోడ్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జాతీయ మానవ హక్కుల నియంత్రణ సంస్థ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్, పలకలు , వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల పరిస్థితుల దృష్ట్యా, చదువుల కొరకై స్కూల్ బ్యాగులు పలకలు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ తాము సంపాదించిన దాంట్లో కొంతలో కొంతైనా ఇతరులకు సేవ చేయడం వల్ల ఆ భగవంతుడు మనకు ఏదో ఒక రకంగా సాయం అందిస్తాడని, ప్రతి ఒక్కరూ సాయం చేసే గుణాన్ని అలవాటు చేసుకోవాలని, సమాజసేవ భగవంతుని సేవగా భావించాలని అందరిని కోరారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గడ్డమీది శ్రీహరి, పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ ఏ నర్సింగ్, ప్రోగ్రాం ఆర్గనైజర్ చిర్ర సందీప్, పాఠశాల చైర్మన్ అలివేలు, అక్కిగారి శ్రీధర్, కొత్తకాపు మహేందర్, కొవ్వూరి శివ కుమార్, అఖిల్, పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు తదితరలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం



- **మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.10)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**
ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహెూత్సవం కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని మాదారం,అవుషాపూర్,అంకుషాపూర్ గ్రామంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ పలువురు నాయకులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్,మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న మెకానిక్ లకు ప్రమోషన్



**జన సముద్రం న్యూస్ జూలై 10 నల్గొండ జిల్లా. దేవరకొండ**
దేవరకొండ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న మెకానిక్ లు.కే.ఎస్. రెడ్డి(యాదగిరిగుట్ట), మోతిలాల్(కోదాడ) కు లీడింగ్ హ్యాండ్ ప్రమోషన్ పై వెళ్తున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. అదేవిధంగా మరో లీడింగ్ హ్యాండ్ కృష్ణయ్య మిర్యాలగూడ డిపోకు బదిలీపై వెళ్తున్నారని, నల్గొండ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న యాదగిరి లీడింగ్ హ్యాండ్ ప్రమోషన్ తో దేవరకొండకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపోకు వారు అందించిన సేవలను కొనియాడారు. మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, అసిస్టెంట్ ఇంజనీరు వెలుగు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురైన వారిని హాస్పిటల్ కు తరలిస్తున్న దొడ్ల వెంకటేష్ గౌడ్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 10**
కూకట్పల్లి పరిధిలో శంషిగుడా, హైదర్ నగర్ పరిసర ప్రాంతాలలో గత ఆదివారం నుండి స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంత మంది అస్వస్థతకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, బాధితులు ఇంకా ఎక్కువ ఉండవచ్చు అనే అనుమానంతో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి సాయి చరణ్ కాలనీ పరిసర ప్రాంతాలలో పర్యటించి, స్థానికులతో మాట్లాడి గత రెండు మూడు రోజులనుండి కల్లు తాగి వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉన్న బాధితులను గుర్తించి వారి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించి, వారిని వెంటనే నిమ్స్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంతమందికి అదే రోజు ఎలాంటి అనారోగ్య లక్షణాలు లేకపోయినా, మరుసటి రోజు ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరికి అనారోగ్య సమస్యలు బయటపడ్డాయి అని అన్నారు. వారికి బీపీ పడిపోవడం, వాంతులు, విరేచనాలు, వంటి లక్షణాలతో అస్వస్థతకు గురవ్వడంతో హాస్పిటల్ కు తరలించడం జరిగిందని అన్నారు. అస్వస్థతకు గురైన రోగులకు తెలంగాణ ప్రభుత్వం నిమ్స్ లో ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పించింది కాబట్టి కొంతమంది అవగాహన లేక సమస్య గురించి సమాచారం తెలియని రోగులను గుర్తించి వారిని నిమ్స్ హాస్పిటల్ కు తరలించామని అన్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని, నిందితులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. చాలామంది నిజాయితీగా వ్యాపారం చేసేవారు కూడా ఉన్నారని, ఒక్కరూ చేసిన తప్పుకు అందరిని నిందించడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, లక్ష్మమ్మ, శివ, బాబు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. మీరు గాని మీకు తెలిసివారు గాని బీపీ పడిపోవడం, వాంతులు, విరేచనాలు, వంటి లక్షణాలతో బాధపడుతుంటే వెంటనే నిమ్స్ కు వెళ్లి వైద్యం చేయిచుకోవాలని కార్పొరేటర్ తెలియచేసారు. ఏదైనా అవసరం ఉంటే మా కార్యాలయానికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. కార్పొరేటర్ కార్యాలయం ఆల్విన్ కాలనీ డివిజన్ ?? 7680894569

# నల్గొండ జిల్లాలో స్థానిక ఎన్నికల నిర్వహణకు కసరత్తు



**జన సముద్రం న్యూస్ జూలై 15 నల్గొండ జిల్లా**
పెరిగిన ఎంపీటీసీ స్థానాలు నల్గొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు వేగవంతమయ్యాయి ఇప్పటికే గ్రామ పంచాయితీల సరిహద్దులపై ప్రభుత్వానికి అధికారులు నివేదిక పంపించారు గ్రామాల్లో వార్డులను కూడా ఖరారు చేశారు తాజాగా మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఎంపీటీసీల పునర్విభజన షెడ్యూల్ను ప్రకటించారు నల్గొండ జిల్లాలో 352 కు ఎంపీటీసీ స్థానాలు పెరిగాయి

# 50 లక్షల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.10)**
**జనసముద్రం న్యూస్**
మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ ఎస్వీ నగర్,బాబా నగర్ (నాచారం) రూపాయలు 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలలో డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే సిసి రోడ్లను వేయిస్తున్నామని అన్నారు.ఉప్పల్ నియోజకవర్గం లో అన్ని డివిజన్లను సమ ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధిని చేపడుతున్నమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ రూప,వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు,కాలనీ అధ్యక్షులు నెమలి రవికుమార్,బిఆర్ఎస్ నేతలు వాసు గౌడ్,కుంటి కృష్ణ,శ్రీశైలం,సనాల రవి చారి,సాయి కుమార్,శ్రీనివాస్ రెడ్డి,స్థానిక కాలనీవాసులు యాదగిరి,శ్రీనివాస్ రెడ్డి,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డైరెక్టర్ ( పా)ను సన్మానించిన సింగరేణి అధికారులు,



**జనసముద్రం న్యూస్ జైపూర్ జూలై 10:**
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పర్యటనకు విచ్చేసిన సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు (ఐఏఎస్) ను సి ఎం ఓ ఏ ఐ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు, అనంతరం సింగరేణి అధికారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయినా పిఆర్పి బకాయిలను వెంటనే విడుదల చేయాల్సిందిగా సి ఎం ఓ ఏ ఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్ సింగరేణి డైరెక్టర్ (పా) దృష్టికి తీసుకువెళ్లారు, ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారుల సంఘం బ్రాంచ్ సెక్రటరీ, సంతోష్ కుమార్, అప్పారావు, శివప్రసాద్, రమేష్, మోబిన్ పాల్గొన్నారు

# కార్మిక కర్షక హక్కుల సాధనకు పోరాటాల మార్గం. మల్లులక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ వారి ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాలు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్ జులై 10
హుజూర్నగర్ నియోజకవర్గ ప్రతినిధి అలవాల రవి:

కార్మిక,కర్షిక హక్కుల సాధనకు పోరాటాల మార్గం:మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలాగే పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నిర్ మల్లిఖార్జున్ వ్యతిరేక చట్టాలు వెనుకకు తీసుకునే వరకు ఐక్య పోరాటాలు దేశంలో కార్మిక కర్షక హక్కుల సాధనకు పోరాటాల మార్గమని కర్షక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునే వరకు ఐక్య పోరాటం సాగించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్ లక్ష్మి అలాగే పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నిర్ మల్లిఖార్జున్ వివిధ ప్రజాసంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సమ్మె సందర్భంగా హుజూర్నగర్లో ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో సిఐటియు,ఏఐటియుసి,ఐఎఫ్ టియు,బి ఆర్ ఎస్ కె వి సంఘాలు ఎంపీడీవో ఆఫీసు నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో ఇరువురు మాట్లాడుతూ.150 సంవత్సరాల క్రితం 8 గంటల పని విధానం కావాలని కార్మికులు అనేక పోరాటాలు సాగించారని, పోరాటాల ఫలితంగా అమలైన ఎనిమిది గంటల పని విధానాన్ని నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 12 గంటలకు మార్చేందుకు నాలుగు లేబర్ కోళ్ల తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు.మోడీ 11 సంవత్సరాల కాలంలో స్వతంత్రం వచ్చిన తర్వాత ఎన్నడు లేని విధంగాఅనేకదఫాలుదేశవ్యాప్తంగాసమ్మెలు,బందులు






జరిగాయన్నారు.
ఈపోరాటం పాలకుల తీరుకు నిదర్శనమన్నారు నిదర్శనమన్నారు.ఇటీవల కాలంలో రైతాంగానికి సంబంధించినమూడునల్లచట్టాలనుతీసుకొచ్చిందన్నారు. రైతులు,కార్మికులు, వ్యవసాయ కూలీలు బిజెపి ఇతర పార్టీలు 14 నెలల సుదీర్ఘ పోరాటంచేశాయన్నారు.750 మంది వరకు చనిపోయారని, చివరకు గతించడం లేక మోడీ ఆనల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు.ఈదేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తర్వాత అంత పెద్ద పోరాటం ఈ రైతాంగ పోరటమన్నారు.చట్టాలను వెనక్కి తీసుకున్న దొడ్డి దారిని అమలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు.కార్మిక, కర్షక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలతో ముందుకుపోవాలన్నారు.మోడీపాలనఅంతవరకు,కార్మిక,కర్షక హక్కులు సాధించుకునేంతవరకు ఈ పోరాటాలు ఆగన్నారు.
ఈసభ శీలం శ్రీను,బెల్లంకొండ గురవయ్య, మేళ్లచెరువు ముక్కంటి,జడ శ్రీను అధ్యక్షతన జరిగింది.ఈసభలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లావల రాములు,రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఫోటు లక్ష్మయ్య,బి ఆర్ ఎస్ కె వి అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, మహిళా సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఉత్సల సృజన,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,బ్లాక్ ఐ ఎన్ టి యుసి నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి,తంగేళ్ల వెంకటచంద్ర,గుండు వెంకటేశ్వర్లు,పోసనబోయినహుస్సేన్,తురకవీరయ్య, శీలం వెంకన్న,వీరబాబు,పాశం రామరాజు ఎలక సోమయ్య గౌడ్, ఎస్కే సైదా,ఇంటి తిరుపయ్య, చలిగంటి జానయ్య, చెవ్వాది సైదులు,రేపాకుల మురళిచిన్నంవీరమల్లు,తుమ్మకొమ్మయోన,ఇందిరాల త్రివేణి,కాకిఅజయ్,చంద్రం,కోటేశ్వరరావు, రేపాకుల వీరస్వామి,చింతకాయల మల్లయ్య, చింతకాయల పర్వతాలు,కొప్పెర లాలయ్య,సప్పిడి సావిత్రి,గడ్డం వెంకటమ్మ, శాంతరాజ్యం,చింతల వెంకటమ్మ, సుశీల,కుమారి,లక్ష్మయ్య, దేవకరణ,సైదులు,రేణుక, చింతకాయల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు మద్దతుగా సమ్మెలో పాల్గొన్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

జనసముద్రం న్యూస్ జూలై 10 జమ్మికుంట

దేశవ్యాప్తంగా బుధవారం రోజున జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెకు మద్దతుగా జమ్మికుంట పట్టణంలో జరిగిన జాతీయ కార్మిక సంఘాల సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతుగా సమ్మెలో పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు. సౌడమల్ల యోహాన్, ఏ బూసి. సంపత్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలతో కార్మికులకు ఏ విధంగా అయితే నష్టం వాటిల్లుతుందో అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా 44 కార్మిక చట్టం ప్రకారం అన్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే




జర్నలిస్టులకు ఉన్నటువంటి రైల్వే పాసులను రద్దుచేసి ఇప్పటివరకు పునరుద్ధరించలేదని , రైల్వే పాస్ లను వెంటనే ప్రారంభించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు ఎండి ఖాజా ఖాన్, వలిపిరెడ్డి శ్రీనివాస్,కందుకూరి రాజు, అంబాల శ్రీరామ్, పెద్ది సంతోష్, ఖండెం .వంశీకృష్ణ, బడుగు రవికుమార్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో ఘనంగా ఆషాడ మాస గోరింటాకు పండుగ





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 10

మహబూబాబాద్ పట్టణ పరిధిలో గాదె రుక్మరెడ్డి మెమోరియల్ హైస్కూల్లో ఆషాడ మాస గోరింటాకు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ రీనా గోపికృష్ణ రజిత మాధవ్ మరియుకమ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆషాడమాసంలో ఆడపిల్లలు సంప్రదాయంగా గోరింటాకునుఅందంగాఅలంకరించుకోవడం తెలంగాణ సంస్కృతి దాన్లో భాగంగా గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్లోసంస్కృతిసాంప్రదాయాలుపిల్లలకుతెలియజేయడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రకృతి సిద్ధమైన గోరింటాకును తెంపి దానిని రోటిబండలోనూరి పిల్లలు ఉపాధ్యాయులు గోరింటాకుతో అలంకరించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం

మహబూబాబాద్ జిల్లా ,జనసముద్రం న్యూస్ జులై 10

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో3కోట్ల35లక్షలతోనూతన విశ్రాంతిభవనం మరియు షాంపింగ్ కాంప్లెక్స్ మంజూరు చేపించిన ఎమ్మెల్యే గారికి మండల ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి.
మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్. రాష్ట్రా కిసాన్ సెల్ నాయకులు. పెరుమాళ్ళ గుట్టయ్య గౌడ్.
నెల్లికుదురు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన విశ్రాంతిభవనం మంజూరు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు సంబంధిత రోడ్డు రవణాల మరియు గృహ నిర్మాణం శాఖల మంత్రివర్యులు



సహకారంతో 3 కోట్ల 35 లక్షల నిధులతో మంజూరు చేయడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ గారికి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి ప్రగతి పదంలో ముందుకు పోతుందని రాబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో అధిక స్థానాలను కైవసంచేసుకుంటుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో తోరూర్ మార్కెట్ డైరెక్టర్లు తుళ్ళ నరేందర్,గుగులోత్భాస్కర్.కాలేరుమల్లేశం,నాయకులు దాసరి పప్రకాష్, వెన్నం క్రాంతి,గంగిడి ఎల్లారెడ్డి మాదరి ప్రశాంత్. రాజు నాయక్,బానోత్ రమేష్, గడ్డమిది వేణు,గుగులోత్ రాము,డాక్టర్ వెంకన్న, చిన్నబోయిన శ్రీనివాస్, ఆకుల నర్సయ్య,జంగా వంశీ,కొంపెల్లి శ్రీశేలం, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి నిత్యశ్రీ కి సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం పట్టు వస్త్రాల బహుకరణ

మహబూబాబాద్ జిల్లా జనసముద్రం న్యూస్ జులై 10 :

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన కందునూరి కవిత-మహేష్ గౌడ్ గార్ల దంపతుల కుమార్తె నిత్యశ్రీ గౌడ్ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి నిత్యశ్రీ కి నూతన పట్టు వస్త్రాలు బహుకరించి,చిన్నారి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు అందజేసిచిన్నారి ని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సంతోషంతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నిత్యశ్రీ ని ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య



గౌడ్..ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రవి కళ్యాణ్,వెంకట్ గౌడ్, హర్యానాయక్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడి జ్ఞాపకార్థం విద్యార్థులకు మెటీరియల్,జీపీకి చైర్లు అందించిన ఈసంపల్లి సాయికుమార్.

మహబూబాబాద్ జిల్లా,జనసముద్రం న్యూస్ జూలై 10

మహబూబబాద్ పట్టణ పరిధిలో ఇసంపెల్లి భాహుభరత్ తేజ్ జ్ఞాపకార్థం గా గాదే రుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో 4వ తరగతి చదువుతున్న పిల్లలకు మరియు ఉపాధ్యాయులకు ఒక నోట్ బుక్,పుస్తకం,పెన్ను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి,మాట్లాడుతూ పిల్లలు ఈత కోసమని చెరువులోకి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవడం చాలా బాధాకరం,పిల్లలు తమ తల్లిదండ్రులకు చెప్పకుండా ఎవరు కూడా బయటికి వెళ్ళొద్దని ఎందుకంటే పిల్లలు కోసమే తల్లిదండ్రులు నిత్యం పరిటాపిస్తూ వారిని కాపాడుకుంటారు ఇలాంటి సందర్భం లో తల్లిదండ్రులు కు చెప్పకుండాపోవడంతో ఎన్నో రకాలైన ఇబ్బందులకు గురవుతూతమ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారని తల్లిదండ్రులుగా ఇసంపెల్లి సంధ్య సాయికుమార్ బాధపడుతూ మరి తమ కుమారుని జ్ఞాపకార్థంతో



తమ కుమారునితో చదువుతున్నటు వంటి ప్రతీ విద్యార్థిని విద్యార్థులకు ఒక నోట్ బుక్,ఒక పుస్తకం, పెన్నులు జ్ఞాపకార్థంగా బహుకరించడం జరిగింది.అలాగే తమ సొంత గ్రామం చెట్ల ముప్పారం గ్రామపంచాయతీకి తమ కుమారుడి జ్ఞాపకార్థంగా ఆరు కుర్చీలు అందజేశారు.
మరొకసారి పిల్లలకు చేతులెత్తి దండం పెడుతూన్న ఎవరు కూడా తల్లిదండ్రులు తెలియకుండా ఇంట్లో నుండి వెళ్లకుడదని, పిల్లల భవిష్యత్తు కార్య నిర్వహణకు కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని చేతులెత్తి దండం పెడుతూ తెలియజేయడం జరిగింది
ఇట్టి కార్యక్రమములో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంతన్ రామరాజు, తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు కమ్మగాని కృష్ణమూర్తి, సీనియర్ జర్నలిస్టుగొర్రెచిట్టిబాబు,టియెస్జేయుమహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ దీర్,సాక్షి రిపోర్టర్ యాకాంబరం,రిలయన్స్ స్టోర్ మేనేజర్ బొడ్డుమహేందర్,వెంకన్న,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య నియమాకం"



మహబూబాబాద్ . జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 10

మహబూబాబాద్ జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా మహబూబాబాద్ మున్సిపాలిటీ అనంతారానికి చెందిన న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య ను నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య మట్లాడుతు తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి. మురళీ నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , ఎంపీ పి. బలరాం నాయక్ ,డిసిసి అధ్యక్షుడు భరత్ చంద్ర రెడ్డి మరియ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల కు మరియు న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు పెరిగాయని, బాధితులకు అండగా ఉండి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేస్తానని కొంపెల్లి వెంకటయ్య తెలిపారు.

# సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సార్వత్రిక సమ్మె

జనసముద్రం న్యూస్ జులై 10 హుజురాబాద్

ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ మరియు అసోసియేషన్ ఫెడరేషన్స్ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మిక పెన్షనర్స్ కు వ్యతిరేకంగా అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ బుధవారం రోజు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ కొప్పుల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కదిరే రమేష్,ఆధ్వర్యంలో
హుజూరాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరంమున్సిపల్పార్కులో బహిరంగ సమావేశం నిర్వహించ నైనది.ఇట్టి సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ తడికమళ్ళ శేఖర్ మాట్లాడుతూ ఉద్యోగ, కార్మిక, పెన్షనర్స్ హక్కులకు భంగం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేస్తూ, కార్మికులకు 26 వేల కనీస వేతనాన్ని చెల్లించాలని, అదేవిధంగా ఈపీఎస్ పెన్షనర్స్ కు 13000 కనీసంగా పెన్షన్ చెల్లించాలని, ఎన్ పి ఎస్,సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేస్తూ, పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. అదేవిధంగా వ్యవసా య ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను ప్రకటించి,ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని కోరుతూ, వెల్ఫేర్ పండు లోకి వచ్చిన చందా నిధులతో నిర్మాణ కార్మికులకు ఈఎస్ఐ కవరేజ్ ఇవ్వాలని కోరినారు. కార్యక్రమంలోసిఐటినాయకులు ఎండీ అజ్జు,తాడూరి




లతా, బజార్ హమాలి నాయకులు చంద్రయ్య,ఎడ్ల శ్రావణ్ కుమార్, కొండూరు కిరణ్ టా ప్రా నాయకులు బొంగోని వెంకటయ్య, చీకట్ల సమ్మయ్య, తాటిపాముల కనుకయ్య, భారత ప్రభాకర్, దొంత హరికిషన్ ముక్కెర మొగిలి, గాజర్ల బుచ్చిరాజం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో కి సన్మానం

జనసముద్రం న్యూస్ జూలై 10 ఇల్లందకుంట

బుధవారం రోజు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంచైర్మన్ఇంగిలే రామారావు ఇల్లంతకుంట మండలానికి తాసిల్దార్ గా నూతనంగా వచ్చి బుధవారం రోజు బాధ్యతలు తీసుకున్నటువంటి దాసరి రాజమౌళి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతోసత్కారం చేసి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటోను బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, దేవస్థానం ధర్మకర్త గొడిశాల పరమేష్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శీతల రోష పతి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

జనసముద్రం న్యూస్ జులై 10
హుజూర్నగర్ నియోజకవర్గ ప్రతినిధి అలవాల రవి

సార్విత్రిక సమ్మె సక్సెస్ పాల్గొన్న కార్మికుడి ఉద్యోగ ప్రతి ఒక్కరికి అభినందనలు టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపినారు.
కార్మికుల ప్రదర్శనలులో మోడీ గో బ్యాక్ పెట్టుబడిదారీ వ్యవస్థ నాశించాలి లేబర్ కోడలు రద్దు చేయాలి కార్మికుల శ్రమ కార్పొరేట్లకు వద్దని నినాదాలు చేసినారు. హుజూర్నగర్ లో పరిశ్రమ ప్రాంతమైన రైస్ ఇండస్ట్రీ నుండి కార్మికులు ప్రదర్శన చేసినారు అనంతరం కార్మికుల ఉద్దేశించి శీతల రోషపతి టిడిపి హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాల సవరణ రద్దు చేయాలని లేకుంటే మరిన్ని ఉద్యమాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉంటాయని హెచ్చరించారు. భారతదేశంలో సుమారు నాలుగు కోట్ల మంది వివిధ రకాల కార్మికులు ఉంటారని వాళ్లకి మీరు అదనంగా ఇవ్వకపోయినా ఎన్నో పోరాటాలు చేసి సాధించిన హక్కు హరించవద్దని కోరుతున్నారు.
ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్ గుండెబోయిన ఎంకన్న యాదవ్ కంకణాల రామయ్య తమ్మిశెట్టి రాములు అమరవరం స్వరూప సుకన్య దుర్గారావు సైదులు నాగేశ్వరరావు దీనమ్మ మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కండ్లకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ గా ఎన్నికైన బోయిన చిన్న లింగయ్య ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



| | | |
|---|---|---|
| Kandlakunta PACS | Boyina Chinalingaiah | Chairperson |
| | Sadanala Prasad | Person |
| | Desavath Samblu Bai (Samrajyam) | Person |

**జనసముద్రంన్యూస్, జూలై 10, వెల్దుర్తి మండలం**

పల్నాడుజిల్లామాచర్లనియోజకవర్గంవెల్దుర్తి మండలంలోని కండ్లకుంట ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్ పర్సన్ గా పట్లవీడు గ్రామానికి చెందిన బోయిన చిన్న లింగయ్య ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ
నా ఈ నియామకానికి కృషి చేసిన మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి మరియు టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కండ్లకుంట ప్రాథమిక వ్యవసాయ సంఘం పర్సన్స్‌గాసాధనాలప్రసాద్,దేశావత్‌సాంబులుభాయి (సామ్రాజ్యం) నియమితులయ్యారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో సిఐటీయు హౌస్ పెయింటింగ్ కార్మికుల ఆధ్వర్యంలో సమ్మె

**జనసముద్రం న్యూస్ జులై 10**
**హుజూర్నగర్ నియోజకవర్గ ప్రతినిధి అలవాల రవి**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సిఐటియు హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని 1996 భవన నిర్మాణ కార్మిక చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ నూతన లేబర్ కోడ్ ల వల్ల రానున్న రోజుల్లో 12 అడుగుల ఎత్తులోపు ప్రమాదం జరిగితే ప్రమాద బీమా కోల్పోయే పరిస్థితి ఉందని కార్మికుల కుటుంబాలను అన్యాయం చేయుట కొరకే ఈ లేబర్ కోడ్ లు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి దుండిగల మల్లేష్ కోశాధికారి అమరబోయిన




నాగేంద్రబాబు యనమల శ్రీను భారతం రాజేష్ కొత్తపల్లి శ్రీను గండు సతీష్ అనబత్తుల శ్రీను తుర్క నరేష్ నాగేశ్వరరావు నాగరాజు నరేష్ సూర్య బాబా జలాల్ జానీ నబీ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసి శుభాకాంక్షలు తెలియ జేసిన.. యువనేత సాయి ఆచారి ..!

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా పివిఎన్ మాధవన్..!**
**- అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలియ జేసిన.. "యువనేత సాయి ఆచారి" ..!**

**అన్నమయ్య జిల్లా జూలై 10 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ :
బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా పివిఎన్ మాధవన్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రైల్వే కోడూర్ కు చెందిన యువనేత సాయి ఆచారి విజయవాడలో పదవి బాధ్యత ప్రమాణస్వీకారానికి హాజరవి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది..

రైల్వేకోడూరులోని కొంతమంది బిజెపి కార్యకర్తలను అభిమానులను తీసుకువెళ్లడం జరిగిందని చెప్పుకొచ్చారు ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు ప్రశాంత రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే శ్రీమతి దగ్గుబాటి పురుందేశ్వరి మరియు సత్య కుమార్, సోము





వీర్రాజు, విష్ణుకుమార్ రాజు ను సీనియర్ నాయకులను కలవడం జరిగినది.. వీరందరి సారథ్యంలో పార్టీ అభివృద్ధికొరకుతనవంతుకృషి చేస్తామని తెలియజేశారు..

## ప్రభుత్వ ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమం



**జనసముద్రం న్యూస్, జూలై 10**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం నల్లగొండ గ్రామంలో ఎంఎన్ఆర్జీఎస్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల ఎంపిపి బుడుగు రమేష్ బాబు, జెడ్పీటీసీ వార నూకరాజు, సర్పంచ్ రాజకుమారి, వైస్ ఎంపిపి అప్పన్న వెంకట రమణ, డౌనూరు సిగ్మెంట్ ఎంపీటీసీ బిడిజన అప్పారావు (వైసీపీ మండల అధ్యక్షుడు) మాజీ మార్కెట్ చైర్మన్ జైతి రాజులమ్మ,వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్.సూరిబాబు,జీల్లా సభ్యులు సుమర్ల సూరిబాబు, ముసిలి నాయుడు, సుధాకర్ గౌరీ, నల్లగొండ విఆర్పీ , మండల ఉపాధ్యక్షులు నర్సీకృష్ణ, వైస్ ఎంపిపి అంబటి నూకలమ్మ, గాంధీ ,రాజు బాబు, కళ్యాణం ,తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాశమైలారం ఘటన అధికారుల కీలక నిర్ణయం

**జనసముద్రం న్యూస్ జులై 10**
**సంగారెడ్డి జిల్లా క్రైమ్ రిపోర్టర్ కాజా పాషా**

జిల్లా పాశమైలారం శివాజీ పరిశ్రమ ప్రమాదం విషయంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు.
రాహుల్. శివాజీ. వెంకటేష్.విజయ్. అఖిలేష్. జస్టిన్. రవి.ఇర్ఫాన్.పూర్తిగాకాలి బూడిదై ఉంటారని అనుమానం వ్యక్తంచేశారు,అంతక్రియలకుసంబంధించినకార్యక్రమా లు చేసుకోవాలని సూచించారు.
ఆచూకీతెలిస్తే సమాచారం ఇస్తామని కుటుంబ సభ్యులకు



తెలిపారు ఈ ఘటనలో ఇప్పటికే 44 మంది మృతి చెందిన విషయం తెలిసిందే

## రైల్వే మేంబర్ కి వినతి పత్రం అందజేసిన దొనకొండ బిజెపి నాయకులు.



**జనసముద్రం న్యూస్-దొనకొండ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు గా పివిఎన్ మాధవ్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా విజయవాడలోని పార్టీ కార్యాలయానికి వచ్చిన ఇండియన్ రైల్వే బోర్డు మెంబర్ సిద్ధ సూర్య కుమారి కి దొనకొండ రైల్వే స్టేషన్ లో కరోనా తర్వాత నుంచి ఎక్స్ప్రెస్ రైలు ఆగటం లేదని, దానివల్ల మండలంలోని ప్రజలు ప్రయాణ సౌకర్యాల కోసం ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, వారి దృష్టికి బిజెపి నాయకులు తీసుకెళ్లడం జరిగింది, ఆమె వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేసి కచ్చితంగా దొనకొండలో ఎక్స్ప్రెస్ రైలు ఆగేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల మాజీ బిజెపి అధ్యక్షులు రోడ్డ వెంకట్రావు,బిజెపి నాయకులు బత్తుల శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దయ్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గోరంట్ల 1 వ వార్డు లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం

**గోరంట్ల, జనసముద్రం న్యూస్, జులై,10,**

రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణం లోని 332 బూత్ పరిధి లోని 1వ వార్డులో గల ఎస్సీ కాలనీ ఏరియా నందు సుపరిపాలన లో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఏడాది పాలన పై ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందాయ,లేదా అని అడిగి తెలుసు కున్నారు, సమస్యలు ఉన్న,పథకాలు ప్రజల దృష్టికి తీసుకు రావాలని,ఈ కార్యక్రమం చేపట్టడం



జరిగింది,
ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్
గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నిమ్మల చంద్రశేఖర్ ,నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, బీసీ



సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, ఉమాశెంకర్, వార్డునెంబర్ నాగరాజు, నరసింహులు, అజ్మతుల్లా, వేణు,కలీమ్,మహేంద్ర,జయ,శేషు,వెంకటరామ్, తో పాటునాయకులు,కార్యకర్తలుపెద్దఎత్తునపాల్గొన్నారు.

## వైస్సార్ అంటేనే సంక్షేమం-రైతు బాంధవుడు.

**జనసముద్రం న్యూస్, జులై 10**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం,నల్లగొండ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు (ఎంపిటిసి) మాజీ మార్కెట్ చైర్మన్ జైతి రాజులమ్మ గారు ఆధ్వర్యంలో నల్లగోండ గ్రామంలో దివంగత నేత స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొయ్యూరు మండల ఎంపిపి రమేష్ బాబు, జెడ్పీటీసీ వారా నూకరాజు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎఎంసి మరియు డైరెక్టర్లు పాల్గొని, వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికిపూలమాలలువేసి,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.
వైసీపీ శ్రేణులు మాట్లాడుతూ, వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 మరియు 104 సేవలు, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకుఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలను కొనియాడారు. ఈ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధికి దోహదపడ్డాయని, దేశంలో ఇటువంటి సంక్షేమం ఎక్కడా లేదని పేర్కొన్నారు. అలాగే, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సంక్షేమ కార్యక్రమాలను అపూర్వంగా కొనసాగించారని, ఆయన నాయకత్వంలో ప్రజలకు మరపురాని సేవలు అందాయని గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండలంలోని అన్ని పంచాయతీల నుండి సర్పంచ్‌లు,వైస్ ఎంపిపి అప్పన్న వెంకటరమణ,నూకలమ్మ, సర్పంచ్ ల పోరం అధ్యక్షులు ముసిలి నాయుడు, స్థానిక



సర్పంచ్,రాజుకూమరి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అచ్చుత్ , బిసి డైరెక్టర్ నాగమణి, జీల్లా ఉపాధ్యక్షులు గాడి సత్తిబాబు,సుదకర్, నీలపు సూరిబాబు, సూరిబాబు,రిమల శ్రీను,దుపం శ్రీను, రాజు, శోభన్, సత్యనారాయణ,బాలకృష్ణ,చంద్రరావు,గాంధీ, రాంమూర్తి,శోభన్,రాజుబాబు,కళ్యాణం,గౌరీ,లోవరాజు,దవిద్,జాగ్గరావు, జిల్లా సభ్యులు,పార్టీ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు,గ్రామస్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 12 గంటల వద్దు.. 8 గంటల ముద్దు..!!





**- ఎర్రజెండాలతో ఎరుపెక్కిన రైల్వే కోడూరు.సిఐటియు,ఏఐటీయూసీ,ఆధ్వర్యంలో లేబర్ కోడులు రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని కొనసాగించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, భారీ ప్రదర్శన..!**
**- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె 11 కార్మిక సంఘాలు పిలుపు మేరకు..!!,**

**అన్నమయ్య జిల్లా , జూలై 9 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరులో బుధవారం ఉదయం, భారీ ప్రదర్శన, సిఐటియు, ఏఐటియుసి, ఆధ్వర్యంలో జరిగింది.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదు అంటూ కార్మిక సంఘాలు బగ్గు మన్నాయి లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కాం ట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అంగన్వాడి ఆశ,స్కీం వర్కర్లని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఎర్రజెండాల చేతబుని నిర్వహించిన ప్రదర్శన రైల్వే కోడూరు వీధులు ఎరుపెక్కాయి ఎమ్మార్వో ఆఫీస్ నుండి, టోల్గేట్ మీదుగా, పట్టణంలో బస్టాండ్ వరకు, ప్రదర్శన జరిగింది. సిఐటియు, ఏఐటీయూసీ, ఆధ్వర్యంలో సాగిన ర్యాలీ లో మా కోరికలు న్యాయమైన అంటూ నినాదాలు చేశారు. లేబర్ కోడులు రద్దు చేయాలని. 12 గంటల వద్దు, ఎనిమిది గంటల ముద్దు, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని. నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షు సిహెచ్ చంద్రశేఖర్,, ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షుడు ఎం.గంగాధర్, మాట్లాడుతూ, కార్మికుల పోరాట సాధించుకున్న, చట్టాలను, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం, పెట్టుబడిదారులు కనుక్కోలంగా, నాలుగు లేబర్ కో డులు తెచ్చారన్నారు. కేంద్రం, 8 గంటల పనిని 12 గంటలకు పెంచడం, రాష్ట్ర ప్రభుత్వం 10 గంటలకు పెంచడం, దుర్మార్గం అన్నారు, కార్మికులకు, ఉద్యోగులకు, ధరల కనుగుణంగావేతనాలు పెంచమంటే పని గంటల పెంచి, జీతాలు తగ్గించారన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటి, బోనస్సు, తొలగిస్తున్నారు. పని గంటలు తగ్గించి, ఉత్పత్తి పెంచడానికి, కొత్తవారికి ఉపాధి కల్పించి,నిరుద్యోగసంస్పర్శరించాలన్నారు.ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల ఉద్యోగులు నష్టపోతారన్నా రు స్కీం లో పనిచేసే, అంగన్వాడి, ఆశ, ఆన్ మేటర్, కనీస వేతనం, 26,000 ఇవ్వాలన్నారు. కార్మికులకు గ కలిసి వేతనం అమలు చేయాలన్నారు కాంట్రాక్ట్ ఔట్సో ర్సింగ్ రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇవ్వాలన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, పెట్రోల్ డీజిల్ లో, నిత్యవసర ధరలు తగ్గించాలన్నారు.
ఈ కార్యక్రమంలో, ఏపీ ఎన్జీవో, తాలూకా ప్రెసిడెంట్, పులిచెర్ల ఓబులేష్,పాల్గొని కార్మికుల చేస్తున్న ఆందోళన న్యాయమైన కోర్కెలని వారి పోరాటాలకు,సంపూర్ణమతఉంటుందనితెలియజేశారు . ఎన్జీవో సంగం రవిశంకర్, సిఐటియు మండల కార్యదర్శి, పి. జాన్ ప్రసాద్, ఉపాధ్యక్షులు, లింగాల యానాదయ్య, అంగన్వాడీ యూనియన్ సిఐటియు మండల నాయకురాలు, జి పద్మ, దుర్గా, శిరీష, లీలావతి, మైథిలి, ఈశ్వరమ్మ, నిర్మల, సుజాత, జై కుమారి, లేబాకు కుమారి, విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, సిఐటియు నాయకులు, హేమంతు, అంకయ్య, కుమార్ రాజా, పోకల కిరణ్, వీఆర్ఏ సంగం అధ్యక్షులు, కనుపర్తి మనీ, కలిసెట్టిలక్ష్మీకర్, ఈ.బలరాం,నాగరాజు, బత్తినబాలాజీ, ఆనిమేటర్స్, వివో సంఘ నాయకులు, నగరిపాటే ఆనందు, బిల్డింగ్ వర్కర్స్ మండల కన్వీనర్, బండారు రాజశేఖర్, పకృతి వ్యవసాయం, నాయకులు, గోవిందు, సుబ్బరాయుడు, ఆటో యూనియన్ నాయకులు, పి.రాజేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, వెంకటరమణ, ఎస్ఎఫ్ఐ, జిల్లా ఉపాధ్యక్షులు, లతీఫ్, సిపిఐ ఏరియా కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, చింతల పూరి నాగమ్మవ్యవసాయ కార్మిక సంఘం పండుగోలమని, ఏపీ ఎం డి సి నాయకులు, పి.మురళి, చైతన్య, ఏవైఎఫ్ నాయకులు, దార్ల రాజశేఖర్, బిల్డింగ్ వర్కర్స్, ఏఐటీయూసీ, పాండు, అంగన్వాడి ఏ ఐ టి యు సి సరోజ, నిర్మల, ఆశా , పంచాయతీవర్కర్స్, అధిక సంఖ్యలో అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో..

**దామరచర్ల మండలం.జులై 10.(జనసముద్రం న్యూస్):**

మండల కేంద్రంలో నార్కెట్ పల్లి అద్దంకి రహదారిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో కార్మిక లోకం పెద్ద ఎత్తున తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించి సార్వత్రిక సమ్మెలో భాగంగా నిరసన వ్యక్తం చేశారు,ఇట్టి సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాలోతు వినోద్ నాయక్,పోలేపల్లిఉదయ్ కుమార్,ఎర్రానాయక్,బైరం దయానంద్ సంయుక్తంగా మాట్లాడుతూ
దేశంలో 11 సంవత్సరాల బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని బ్రిటిష్ ప్రభుత్వం కాలం ముందే సాధించుకున్న కార్మిక 29 హక్కులను రద్దుచేసి నేడు మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలుగా మారుస్తున్నారని దీనివలన దేశంలో కార్మిక,కర్షక ప్రజానికం ఎనిమిది గంటల పని దినం నుండి 12 గంటల పని దినంగా మారుస్తూ చట్టం తీసుకువొచ్చే ప్రమాదం ఉందని అదేవిధంగా లక్షల కోట్ల రూపాయలు ఆదాయాన్నిచ్చే ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్ శక్తులకు చాలా చౌకగా ధారదత్తం చేస్తున్నారని రైతుల విషయంలో తీసుకొచ్చిన నల్ల చట్టం వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు అందే పరిస్థితి లేకుండా పోయిందని విపరీతంగా ధరలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ప్రభుత్వం బడ్జెట్ తగినంత స్థాయిలో కేటాయించక




పోవటం వ్యవసాయ కార్మిక కూలీలకు ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం మోసం చేయడం సమంజసం కాదని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి సుప్రీంకోర్టు చెప్పిన విధంగా కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేసి ఉపాధి కూలీలకు 200 రోజులుపనిదినంకల్పించి రోజుకు 600 రూపాయలు కూలీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మిక కర్షక ప్రజానీకానికి సమీకరించి సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.
ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపా నాయక్,కోటిరెడ్డి,మట్టారెడ్డి,ఖాజా,ఎస్కేసుభాని,వీరన్న ,విజయ్,మహేశ్వరి,జహీర్‌పాషా,సైదులు,సోమమ్మ,ఇందిరా,చెన్నకేశవులు,ఆశాకార్మికులు,గ్రామపంచాయతీ కార్మికులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్లకు10 గంటల పనిని జీవోను వెనక్కి తీసుకోవాలి

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూలై 10**

ఒంటిమిట్ట మండల కేంద్రంలో జులై 9 న దేశవ్యాప్తంగాసార్వత్రికసమ్మెలో భాగంగా బుధవారం ఉదయంఒంటిమిట్ట మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగావ్యవసాయకార్మిక సంఘం ఉపాధ్యక్షులు కే నర్సయ్య మాట్లాడుతూ కేంద్ర ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పనులు కల్పించాలి నేటి ధరలు కనుగొనంగా 600రూపాయలు కూలి ఇవ్వాలన్నారు ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని స్కీం వర్కర్లలు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం 104 108 ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు 10



గంటలపాటు పెంచడాన్నితీవ్రంగావ్యతిరేకిస్తున్నామన్నారు మే డే ఒక చారిత్రాత్మకమైన దినాన్ని కూడా పరిగణలో తీసుకోకపోవడం దురదృష్టకమన్నారు రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయాలని కోరారు అనంతరం స్థానిక ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె నరసయ్య, అంగన్వాడి వర్కర్స్ యూనియన్నాయకురాలు జయలక్ష్మమ్మ, శకుంతల, మల్లేశ్వరి, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు,ఎస్నరసింహులు,వెంకటేష్, సాంబయ్య, రైతుసంఘం, పుల్లయ్య వెంకటసుబ్బయ్య అంగన్వాడి కార్యకర్తలు, వ్యవసాయ కార్మికులు ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- పార్టీలో పనిచేసిన వారికే గుర్తింపు ఇస్తాం
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎంపికైన వారిని సన్మానించిన మాజీ మంత్రి పల్లె,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్, జూలై 10:**

తెలుగుదేశంపార్టీకిభాగాకష్టపడిపనిచేసినకార్యకర్తలకే ప్రభుత్వం నామినేటెడ్ పదవులు కేటాయించిందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.
నియోజకవర్గంలో 14 సహకార సొసైటీ సంఘాలకు ప్రభుత్వం అధ్యక్షులు నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన సందర్భంగాఎంపికైన సహకార సంఘాల అధ్యక్షులు బుధవారంపుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.మాజీ మంత్రి,ఎమ్మెల్యే కి పుష్పగుచ్చం





అందించి శాలువాతో సన్మానించారు.
సందర్భంగాఎమ్మెల్యేపల్లెసింధూర రెడ్డి మాట్లాడుతూ, కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వం గుర్తించి నామినేటెడ్ పోస్టుల్లో నియామకం చేపట్టిందని తెలిపారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీకి కష్టపడి పనిచేసిన వారికే తగిన గుర్తింపు ఇస్తామన్నారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎదురించి టీడీపీ బలోపేతానికి పనిచేసిన వారికే ప్రభుత్వంలో పదవులు ఇచ్చామని అన్నారు.భవిష్యత్ లోటీడీపీకిపనిచేసినకార్యకర్తలకుపార్టీలో,ప్రభుత్వంలో పదవులు కల్పిస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.నామినేటెడ్ పదవులకు ఎంపికైన పుట్టపర్తి టిడిపి మండల కన్వీనర్ విజయ్ కుమార్,శ్రీరామ్‌రెడ్డి,ముమ్మినేనీవెంకటరాముడు,గంగాధర్ నాయుడు,రామారావు,టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరిపాలెంగ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,జులై 10**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొమరిపాలెంగ్రామంలో ఎన్డీఏ ప్రభుత్వంఏర్పడిసంవత్సరకాలంఅయిన సందర్భంగా "సుపరిపాలనలో తొలి అడుగు" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఇంటింటికి మనోజ్ వెళ్లి ఈ ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు వివరించి వాటిని తెలిపే విధంగా కరపత్రాలనుముద్రించిప్రజలకు అందజేశారు.
కూటమి ప్రభుత్వం ఏర్పడి తర్వాత అనపర్తి నియోజకవర్గంలోజరిగినటువంటి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ధి మొత్తం రూ. 160.3 కోట్ల 3 లక్షలు, రైల్వే శాఖ నుండి 292 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా పొందిన లబ్ది మొత్తంగా 452.2 కోట్ల రూపాయలు అని తెలియజేశారు.అలానే ఈ ఏడాది కాలంలో కొమరపాలెం గ్రామంలో 5 కోట్ల 47 లక్షల రూపాయలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ద్వారాలబ్ధిచేకూరిందనితెలిపారు.
11 సంవత్సరాలకాలంలో ప్రధాని మోదీ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.రానున్నరోజుల్లోఅనపర్తినియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో తీసుకుపోవడమే కూటమిప్రభుత్వలక్ష్యమని మనోజ్ తెలియజేశారు.




ఈకార్యక్రమంలోబిక్కవోలుమండలఎన్డీఏనాయకులు కొమరిపాలెంగ్రామఎన్డీఏనాయకులు,కార్యకర్తలు, తెలుగు మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై10**
**ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ద్వారకాతిరుమలమండలంలసిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన మానవహారం సభ జరిగాయి 300 మందికి పైగా కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు. . ద్వారకాతిరుమలజులై9బుధవారం నాడుకార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ ను మోడీ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ద్వారకా తిరుమలలో భారీ ర్యాలీ నిర్వహించారు తొలత స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి మానవహారంగా ఏర్పడి అక్కడ నుండి ర్యాలీగా నినాదాలు చేస్తూ స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు అక్కడ జరిగిన సభకు సిఐటియు మండల కార్యదర్శి ఆదికృష్ణ అధ్యక్షత వహించారు
ఈ సందర్భంగా జరిగిన సభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు సిఐటియు మండల నాయకులు పెద్దిరాజు తులసి తదితరులు మాట్లాడారు







ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కనీస వేతనాల చట్టాన్ని ఎనిమిది గంటల పని హక్కుని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని పెన్షన్ లాంటి సౌకర్యాలు అన్ని రద్దు చేసిందని దాంతోకార్మిక వర్గం బానిసత్వంలోకి నెట్టబడుతుంది అన్నారు లేబర్ కోడ్స్ పేరుతో యజమానులకు అనుకూలంగా చట్టాలు చేసి కార్మికులను 100 ఏళ్ల వెనక్కి తీసుకెళుతుందని వారు విమర్శించారు తక్షణమే లేబర్ కోడ్స్ రద్దు చేయకుంటే నిరవధిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం అవుతారని వారు తెలిపారు కార్మిక కర్షక ఐక్యత ద్వారానే మోడీ మెడలు వంచవచ్చని చరిత్రను రూపించిందన్నారు రైతులకు పంటలకు గిట్టుబాటు ధరకు చట్టం చేయాలని ఉపాధి హామీ కూలీలకు 200 రోజులకు పని పెంచాలని కూలి 600 రూపాయలు చేయాలని ప్రతి కార్మికుడికి రైతుకు పెన్షన్ గ్యారెంటీ చేయాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అనంతలక్ష్మి ధనలక్ష్మి లలిత వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మానుకొండ వీర్రాజు డివైఎఫ్ఐ నాయకులు నాగరాజు తదితరులు నాయకత్వం వహించారు

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల భర్తీ చేయాలి: హరనాథ్ బాబా

**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి,జులై 10.**

మాచర్ల మండలం విజయపురిసౌత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల భర్తీని ప్రభుత్వం చేయాలని మాజీ డివైఈవో, విశ్రాంత ఎంఈఓ హరినాథ్ బాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.
స్థానిక పాఠశాలలో ప్రస్తుతం 450 పైగా విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. అయితే వీరికి ప్రస్తుతం నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహించడం బాధాకరం అన్నారు. తద్వారా విద్యార్థులకు బోధన ప్రమాణాలు కుంటుపడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న 13 ఉపాధ్యాయుల పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.






ఎంతోమంది నిరుపేద విద్యార్థులు పాఠశాలలో చదువుకుంటున్నారని ఉపాధ్యాయులు సరిపడా లేకపోవడంతో ఎంతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం పరిస్థితిని గమనించి డిఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేసి పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఎంసి చైర్మన్ రామ్ చందు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల కొరత అంశాన్ని పరిశీలించి విద్యార్థులకు సరిపడ ఉపాధ్యాయులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని కోరారు.

# మెగా పేరెంట్స్ మీటింగ్ కు అందరూ ఆహ్వానితులే

**దొనకొండ జూలై 9 జనసముద్రం :**

మండలంలో ని పోలేపల్లి లో ఈరోజు ఉదయం తేదీ 10.07.2025న జరుగబోవు తల్లి దండ్రులు ఆత్మీయ సమావేశం ఎం ఈ జి ఏ పి టి ఎం నకు రావలిసినదిగా మండల విద్యాశాఖాధికారి అయిన యన్.సొంబశివరావు షేక్ అమీర్ , మండల విద్యాశాఖాధికారి 2 వారిని మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల పోలేపల్లి ఎస్సీ కు , రావాల్సిన దిగా కొరడమైనది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అదిమూలపు.ప్రభుదాసు పాఠశాల చైర్మన్ రమేష్ పాల్గొన్నారు



# రఫీ, అమిర్ మాతృమూర్తి భౌతికకాయానికి నివాళులర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 10**

బుధవారం రోజు రాయచోటి మాసాపేట శివాలయం వీధిలో వేంపల్లి మహమ్మద్ రఫీ, వేంపల్లి అమీర్ తల్లి మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి - సిఐటియు





**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జులై 10**

చిలమత్తూరు కేంద్రంలో సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో నూతన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.8 గంటల పని వ్యవస్థను 12 గంటలకు పెంచే యత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అసంఘటిత కార్మికుల కోసం చట్టం రూపొందించాలని కోరారు.
బ్యాంకుప్రైవేటీకరణనువ్యతిరేకిస్తూ,బ్యాంకు ఉద్యోగులకు సమ్మెలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్‌లకు లాభాలు చేకూర్చడమే మోడీ ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు.సిఐటియు ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె ర్యాలీ నిర్వహించి.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ
కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు మేరకు మద్దతు ధరలు ప్రకటించాలని,12గంటలుపనివిధానంఉపసంహరించుకొనియధావిధంగాఎనిమిదిగంటల పని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని, స్కీమ్ వర్కర్లైన అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం కార్మికులకు గ్రాట్యుటీ కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆపాలని, రైతులకు పంట పెట్టుబడి సహాయం అందించాలని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ కార్మికుల్ని మరలా ఈ చట్టాల వలన వెట్టి చాకిరీ లోకి నెట్టవేయబడతారాని, కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు, సమ్మెలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేసెకి వీలు లేకుండా ఉక్కు పాదంతో అణిచివేయడానికే కార్మికులు ఈ నాలుగు లేబర్ కోడ్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు
ఈకార్యక్రమంలో సిఐటియూ జిల్లా నాయకులు ప్రవీణ్ ,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# ఏ.పీ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన పి.వి.ఎన్ మాధవరావు

**జనసముద్రం న్యూస్,జులై 10,విజయవాడ ప్రతినిధి ,**

ఏపీ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నేడు పివిఎన్ మాధవరావు విజయవాడలోనీ బీజేపీ రాష్ట్ర కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు... అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారీ బైక్ ర్యాలీతో మొదలుకొని బిజెపి కార్యకర్తలు నడుమ పివిఎన్ మాధవరావు అభిమానులు కోలాహలంతో భారీ ర్యాలీగా బయలుదేరారు... అనంతరం లెనిన్ సెంటర్ వద్ద కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం లెనిన్ సెంటర్ కు పేరు మార్చి కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగా నామకరణం చేయాలని పిలుపునిచ్చారు.. సీతారాంపురం సిగ్నల్ జంక్షన్ వద్ద భారీ గజమాలతో ఎన్టీఆర్ జిల్లా బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పి.వి.ఎన్ మాధవ్ కు గజమాలతో సత్కరించారు... కోలాట నృత్యాలతో, డప్పు వాయిద్యాలు నడుమ, వేద పండితుల ఆశీర్వాదంతో బిజెపి రాష్ట్ర కార్యాలయం చేరుకుని అనంతరం పదవి బాధ్యతలు స్వీకరించారు .
ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు.. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్... ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, బిజెపి నాయకులు డాక్టర్ కాకాని తరుణ్ పాల్గొన్నారు



# పంచాయతీ పురోగతి విషయంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,జులై:10**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలుమండల ప్రజా పరిషత్ బిక్కవోలు కార్యాలయంలో పంచాయతీ పురోగతి విషయం టివి. సివి. పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈశిక్షణ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,ఏఎన్ఎం లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు పరిపాలన అధికారి మరియు మాస్టర్ ట్రైనీస్ అయిన ఎస్ సురేష్ పందలపాక 2 సచివాలయం మరియు జి అశోక్ గ్రేటు2 పంచాయతీ కార్యదర్శి రంగాపురం వారి ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని ఎంపీడీవో శ్రీనివాస్ తెలియజేశారు.






# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గో సంరక్షణ శాలకు దాణ దాత.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 10 ద్వారకా తిరుమల మండలం ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గో సంరక్షణశాల కి దాణ మూలపాడు వాస్తవ్యులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు అనే భక్తుడు 10 టన్నుల గోదాణ ను విరాళముగా బుధవారం నాడు శ్రీ స్వామివారి గోశాల అధికారులు కిషోర్ మరియు కోదండ రామాచార్యులు కు లారీ ద్వారా తీసుకువచ్చి అందజేశారు గత రెండు నెలలుగా పంపించడం ఇది 3 వ సారీ అని గోశాల అధికారులు తెలిపారు.

# జగన్ బంగారుపాలెం పర్యటనలో ఇన్ని ఆంక్షలు ఎందుకు?

- రైతుల గోడును అణచివేయాలనే ప్రయత్నమేనా ప్రభుత్వ వైఖరి...
- రాజకీయ లాభాల కోసం కాదు..రైతుల కోసం జగన్ పోరాడుతుంటే అణచివేత చర్యలు తీసుకోవడం బాధాకరం..
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 10

కష్టాలలో ఉన్న రైతులను పరామర్శించడానికి వైఎస్ఆర్ సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెళ్ళితే, ఏకంగా రైతులపై ఎస్ పి స్థాయి జిల్లా అధికారులు లాఠీ చార్జి చేయడం దుర్మార్గని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గతంలో మిర్చి రైతుల సమస్యలపైన, పొగాకు రైతుల గురించి ప్రతిపక్ష నేత జగన్ వెళ్లి మాట్లాడితేనే కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడిందన్నారు. మామిడి రైతుల కష్టాలను తెలుసు కునేందుకు ఈ రోజు చిత్తూరు జిల్లా బంగారుపాలెం పర్యటనకు వస్తున్నామని చెప్పడంతో రెండు మూడు రోజులుగా ప్రభుత్వంలో చలనం వచ్చిందన్నారు.ప్రతి పక్ష నాయకుడిగా ప్రజల సమస్యలను, రైతుల పడుతున్న కష్టాలను తెలుసుకుని ప్రభుత్వానికి కళ్ళు తెరిపించడానికి జగన్ బంగారుపాలెం పర్యటన చేపడితే ప్రభుత్వం ఇన్ని ఆంక్షలు పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు.ఐదు వందల మంది రైతులు మాత్రమే రావాలని చెప్పడం ఎంత విడ్డూరమన్నారు. అభిమానం ఉన్న రైతులు, కష్టాలు చెప్పుకోవడానికి తరలి వస్తుంటే అడ్డుకుని , కెమెరాలతో ఫోటోలు తీసుకుంటున్నాం..రౌడీ షీట్లు తెరుస్తాం..కేసులు పెడదామని పోలీసులు బెదిరించడం .. స్వయంగా



ఎస్ పి స్థాయి అధికారులే రైతులపైన లాఠీ చార్జి చేసిరక్త గాయాలు అయ్యేటట్లు కొట్టడం ఎంతవరకు సమంజసమన్నారు.పూర్తిగాభారతదేశ రాజ్యాంగాన్ని విస్మరించి, కక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ, సొంత రాజ్యాంగం సృష్టించుకుని రాచరిక, నియంత ,సైనిక పాలన మాదిరిగా అరాచక పాలన సాగిస్తుండడం సరైన విధానం కాదన్నారు. వేలాదిమంది పోలీసులను మొహరింపచేసి,చెక్ పోస్టులు పెట్టి, రైతులను రానీయకుండా ఆపడంతో పాటు స్వయంగా ఎస్ పి లే లాఠీ చార్జి చేయడం చాలా అన్యాయంగా కన్పిస్తోందన్నారు. రాజ్యాంగ విలువలను తాకట్టు పెట్టి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసేవిధంగావ్యవహరిస్తుండడందురదృష్టకరమన్నారు. రాజ్యాంగంపైన ప్రమాణం చేసినప్పుడు మీరు ఏమని చేశారో ఒక సారి ఆలోచించుకోవాలని ఆయన కోరారు.

అధికారులను బెదిరించుకుని, వాళ్ళను గుప్పెట్లో పెట్టుకోవడంప్రజాస్వామ్యవిలువలనుకాలరాస్తున్నారన్నారు.రాజకీయ వేదికల కోసం కాకుండా రైతుల కోసంపోరాడుతుంటేకూడాఈరకంగావ్యవహరించడం బాధాకరమన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండలంలో ఎస్ సి లు కేక్ కట్ చేస్తే ,వాళ్ళను పోలీసు స్టేషన్ కు పిలిపించి, భయభ్రాంతులకు గురిచేయడం మంచి పద్ధతి కాదన్నారు.ప్రతి విషయంలో అడ్డగోలుగా వ్యవహరించడం, గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితర అన్ని పథకాల లోనూ,వ్యవస్థలలోనూ పూర్తిగా దిగజార్చడం దురదృష్టకరమన్నారు.

ఈ రోజు బంగారుపాలెం రైతులపైన ప్రభుత్వ వ్యవహరించిన తీరును చూస్తుంటే గతంలో హైదరాబాద్ బషీర్ బాగ్ లో రైతుల పైన కాల్పులు జరిపి, గుర్రాలతో తొక్కించిన సంఘటన గుర్తుకు తెస్తోందన్నారు. ఇప్పుడు మళ్లీ అదే రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తోందని, రైతుల మధ్య చిచ్చులు పెడుతూ, రైతుల సమస్యలను పరిష్కరించకుండా, కష్టాలు పడుతున్న రైతుల గోడు వినకుండా, వాళ్ళ గొంతుకగా వినిపించే అవకాశం కలుగచేయకుండా ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించడం దుర్మార్గమని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రైతులకు ఒక యేడాది రైతు భరోసాను కూటమి ప్రభుత్వం ఎగరగొట్టిందన్నారు.టమోటా,వరి, వేరుశనగ, ఖర్బూజా, దోస, అంతరపంటలకు, నేరేడు తదితర ఏ పంటలకు ఈ ఏడాది గిట్టుబాటుధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల గురించి,వారి సంక్షేమం గురించి ప్రభుత్వం పట్టించుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# లక్కిరెడ్డి పల్లె అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

- మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి
- వ్యాపారస్తుల సమస్యల పరిష్కరించేందుకు కృషి
- యన్ హెచ్ అధికారులు,

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 10

లక్కిరెడ్డి పల్లె వ్యాపారులతో సమీక్షా కార్యక్రమం నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లిలక్ష్మీప్రసాద్ రెడ్డి...లక్కిరెడ్డి పల్లె అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలనీ,ప్రధాన రహదారిలో ఉన్నటువంటి వ్యాపారస్థులు సమస్యలను కూడా పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి. అన్నారు

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లె మండల కేంద్రంలో రాయచోటి వేంపల్లి రోడ్డు మార్గంలో వేస్తున్న జాతీయ రహదారి వల్ల జరిగే ఇబ్బందులను వారి





దృష్టికి తీసుకువచ్చారు.ఈ నేపథ్యంలో యన్ హెచ్ అధికారులతో,వ్యాపారస్తులతో కలిసి లక్కిరెడ్డి పల్లిలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇక్కడ మూడు నాలుగు సార్లు కొలతలు వేసినట్లు వారి దృష్టికి తీసుకువచ్చారు.

అదే విధంగా ఇక్కడ ఎన్నో ఏండ్లుగా చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకుంటూ జీవనాధారం పొందుతున్నామనీసర్వీస్‌రోడ్డుఎక్కవగాకేటాయించడం తో పూర్తిగా తమ నివాసాలు కోల్పోవాల్సి వస్తుందని వారి ఆవేదనను వ్యక్తం చేశారు.

అభివృద్ధికిమేము వ్యక్తిరేకం కాదని తమ సమస్యలను కూడా పరిష్కరించాలని వేడుకొన్నారు.దీంతో యన్ హెచ్ అధికారులు కూడా తమకు ఇచ్చిన డిజైన్, కొలతలప్రకారమేస్థలంసేకరించిరోడ్డువేస్తున్నామన్నారు.డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి కి పలువురు పూలమాలతోసత్కరించి,దుస్సాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి పల్లె మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఏఐసీసీటీయూ ఆధ్వర్యంలో సమ్మె సిపిఐ బరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్

రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 10

ఏఐసీసీ టి యు ఆధ్వర్యంలో రాయచోటి పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి సమ్మె నిర్వహించారు

ఈసందర్భంగా సిపిఐ(ఎంఎల్) బరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు కనీస వేతనం నెలకు 41000 పెంచాలని కనీస పెన్షన్ 15000 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే జాతీయ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు కనీస వేతనం ఇచ్చి ఇదే పథకాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింప చేయాలన్నారు మహిళల రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు రాష్ట్ర క్యాబినెట్ పని గంటలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమేఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

పెండింగ్ లో ఉన్న 4 నెలల వేతనాలు వెంటనే ఇవ్వాని జిల్లా వ్యాప్తంగా, మరియు రాయచోటి ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు ఇవ్వాలని

ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నదని




ఆరోపించారు.

పీలేరు ప్రభుత్వ హాస్పిటల్లో శానిటేషన్ కార్మికులకు నాలుగు నెలలు దాటి నాలుగు నెలలు అవుతున్న వేతనాలు రాకపోవడం అన్యాయం అని తెలిపారు. అప్పులు తెచ్చుకున్న సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు .జీవో నెంబర్ 549 ప్రకారం 16,000 వేతన ఇవ్వాల్సి ఉండగా, కేవలం11800/మాత్రమేఇస్తున్నారని ఆరోపించారు. అడిగితే బెదిరించడం దుర్మార్గం అని తెలిపారు. అంతేకాకుండా 16000/ ఇవ్వాల్సినటువంటి డబ్బులు 11800/ ఇవ్వడంలో అంతర్యం ఏమిటని తెలిపారు. ఈ డబ్బులు కాంట్రాక్టర్ కాజేసి కొల్లగొట్టడం సరైనది కాదని తెలిపారు .

ఈఎస్ఐ పీఎఫ్ అప్డేట్ కట్టడం లేదని ఆరోపించారు

ముఖ్యంగా వీక్లీ ఆఫ్ లు ఇవ్వకపోవడం, క్యాజువల్ సెలవులు ఇవ్వ కపోవడం సరైనది కాదని ఆయన తెలిపారు. 100 పడకల ఆసుపత్రులు పేరు కు మాత్రమే అన్నారు కేవలం 14 మంది మాత్రమే పనిచేయడం వల్ల కార్మికులకు అదనపు భారం పడుతుందన్నారు .కనుక అధికారులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు.

అంతేకాకుండా పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తారు.కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ,వేతనంలోకోతకోస్తున్నకాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ బద్రతకల్పించాలని డిమాండ్ చేశారు

కాంట్రాక్టర్లుకార్మికుల బాధలు పట్టించుకోకుండా, కార్మికుల సొమ్మును దోచుకుంటున్న శరత్ ను అలాగే. మంజునాథ రెడ్డి లను. తక్షణమే అరెస్టు చేయాలని మాస్కులు గ్లవుజులు బూటులు ఇవ్వాలనిడిమాండ్ చేశారు.

లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్ )లిబరేషన్ నాయకులురమణశానిటేషన్‌యూనియన్.అద్యక్షులు. రామాంజనేయులు.కార్యదర్శిరెడ్డి శేఖర్. సుసీలమ్మ. నాగమ్మ ఈశ్వరమ్మ సుబారతి కన్నమ్మ తులసమ్మ కార్మికులు పాల్గొన్నారు.

# మద్దిరేవుల నెహ్రూ నగర్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ నందు బుధవారం రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు లక్కిరెడ్డిపల్లి క్లస్టర్ ఇంచార్జ్ యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ తెలుగుదేశం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికి ఉన్న సమస్యల గురించి మై టిడిపి యాప్ నందు నమోదు చేస్తూ పెన్షన్ రానివాళ్ళను గాని, తల్లికి వందనం పడినటువంటి వారినిగురించిగానీ,ప్రభుత్వఇల్లు కావలసినటువంటి వారికికానీయాప్‌నందు నమోదు చేయడం జరిగినది

ఈ కార్యక్రమంలో కావలి ఆంజనేయులు వట్టికాళ్ల వెంకటరమణ, కట్టమీద ఆంజనేయులు, సుంకర వెంకటరమణ, జానకిడు నాగసాయి, గంటా సుదర్శన్, కట్టమీద గణేష్, జానకి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు



# దొనకొండలో కార్మికుల సమ్మె ర్యాలీ



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో భాగంగా చిరుపల్లి అంజయ్య అధ్యక్షతన. ఉద్యమ హక్కుల సాధన కోసం సమ్మె మరియు ర్యాలీ దొనకొండ బస్టాండ్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి. తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల పంచాయతీ కార్మికులు. సివిల్ సప్లై ముఠా కార్మికులు. మధ్యాహ్న భోజన కార్మికులు. వెలుగు సిబ్బంది. బిల్డింగ్ కార్మికులు. పోస్టల్ డిపార్ట్మెంట్ కార్మికులు. ఆశ వర్కర్లు. వ్యవసాయ కార్మికులు. ముఠా కార్మికులు. సంఘటిత అసంఘటిత కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# బంగారుపాళ్యంలో వైసీపీ దండుపాళ్యం పర్యటనలా ఉంది

- అడుగడుగున వైసీపీ దండుపాళ్యం బ్యాచ్ ను అడ్డుకుంటున్న రైతులు.
- ఉద్రిక్తతలు సృష్టించేందుకు జగన్ పర్యటనలు చేస్తున్నారు.

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 10

బుధవారం చిత్తూరు జిల్లా బంగారుపాలెం లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మామిడి రైతుల కు న్యాయం చేయాలని రైతులను పరామర్శించడం జరిగినది ఈ ఈ యాత్ర పైన రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందిస్తూ జగన్ పర్యటన వైసిపి దండుపాల్యం బ్యాచ్ ను చుట్టూ వేసుకుని రైతులను ఆదుకోవడానికి కాకుండా ఇబ్బంది పెట్టడానికి అక్కడికి వెళ్లారని ఎద్దేవా చేశాడు, అక్కడికి వచ్చిన వైసిపి నాయకులు కార్యకర్తలు రైతులు అందరిని చాలా ఇబ్బందులకుగురిచేసితొక్కిసులాటజరిగేప్రజల ప్రాణాలను బలిగొనడానికి యాత్రలు చేస్తున్నారని ఆయన అన్నాడు



– జగన్ ప్రజల తీర్పును గౌరవించాలి, రాజకీయ డ్రామాలు అపాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.

# ఉపాధ్యాయుడు మృతికి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 10

రాయచోటి మండలం గొర్లముదివేడు గ్రామం బాలిరెడ్డిగారిపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సుబ్బారెడ్డి భౌతిక కాయాన్ని బుధవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు.అతనిమృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, టి టి డి సలహామండలి మాజీ సభ్యుడు బసిరెడ్డి సిద్దారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి గంగిరెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు బసిరెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు రాజారెడ్డి,చలమారెడ్డి, చెన్నకృష్ణారెడ్డి,బసిరెడ్డి పవన్ కుమార్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, విశ్వనాథ రెడ్డి, మహేశ్వర, మనోహర్, శివ,మాదా చలపతి, వేముల వెంకటేష్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 10

కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కామవరపుకోట మండలం ఈస్ట్ యడవల్లి గ్రామం లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా మరీదు దుర్గారావు వద్ద నుండి 180 యంల్ పరిమాణము గల (10) మద్యం సీసాలు డ్యూటీ పెయిడ్ స్వాధీన పరచుకొని , అతని పై కేసు నమోదు చేయడమైనది!

అలాగే ఈ రోజు చింతలపూడి మండలం తలార్లపల్లి మరియు గణిజెర్ల గ్రామంలో పాత నాటు సారాయి కేసులలో నిందితులు గా ఉన్న ఇస్లావతు కొండా, మానేపల్లి లక్ష్మీనారాయణ, అను ఇద్దరు ను చింతలపూడి తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బంస్ చట్టం ప్రకారం హాజరు పరచగా, మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ చేయడమైనది!

అలాగే ఈ రోజు లింగపాలెం మండలం లింగపాలెం గ్రామంలో పాత నాటు సారాయి కేసులలో నిందితురాలు గా ఉన్న చిలకబట్టుల వెంకటేశ్వ రమ్మ అను మహిళ ను లింగపాలెం తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బంస్ చట్టం ప్రకారం హాజరు పరచగా, మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ చేయడమైనది!

అలాగే ఈ రోజు టి .నర్సాపురం మండలం కృష్ణాపురం మరియు కొత్తగూడెం గ్రామంలో పాత నాటు సారాయి కేసులలో నిందితులు గా ఉన్న బొల్లవరపు విజయశాంతి, అను ఇద్దరును టి .నర్సాపురం తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బంస్ చట్టం ప్రకారం హాజరు పరచగా, మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ చేయడమైనది!

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ. అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత




జనసముద్రం న్యూస్ , జులై 10

సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం తలుపుల మండలం గుండువారిపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉడుములు కుర్తి అశోక్ కుమార్ కి . 10,00000 రూపాయలు చెక్కును శాసనసభ్యులు కందికుంట ప్రసాద్ మరియు మాజీ సర్పంచ్ మడక రామ్మోహన్ స్థానిక టిడిపి నాయకుడు తలుపుల ప్రధాన కార్యదర్శి జయచంద్ర బాధితుని తండ్రికి చెక్కు అందజేశారు,

:- కొడుకు బాగా లేని విషయం బాధితుని తండ్రి మాజి సర్పంచ్ రామ్మోహన్ కు తెలియజేయడంతో ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఎమ్మెల్యే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కదిరి ఎమ్మెల్యే శ్రీ కందికుంట వెంకట ప్రసాద్ గారు రాసిన లేఖ, ప్రభుత్వం రూ. 10,00,000 (పది లక్షల రూపాయలు మాత్రమే) వరకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శ్రీ/శ్రీమతి ఉడుములకుర్తి అశోక్, పెద్దన్నవారిపల్లి(ఆర్), తలుపుల, అనంతపురం వారికి అవసరమైన చికిత్స అందించాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.దాని ఆవరణలతో సహా. సీఎం రిలీఫ్ ఫండ్ కు :- CMRF – చికిత్స కోసం స్పార్ష్ ఆసుపత్రికి CMRF కింద LOC మంజూరు చేశారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఏపీ జెన్కోను సందర్శించిన ఎస్ఈ తిరుమల ప్రసాద్



**జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి.మాచర్ల, జూలై 10.**

నాగార్జునసాగర్ ఏపీ జెన్కోను శ్రీశైలం చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) తిరుమల ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఈఈ అప్పాజీ, ఇతర అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్థానిక జెన్కో ఉద్యోగులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రస్తుతం శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి నీరు వస్తున్న తరుణంలో సంబంధిత అధికారులు విద్యుత్ జనరేషన్ కు సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే స్థానిక ఎస్బీఐ ఎదురుగానున్న స్థలంను పరిశీలించారు. గతంలో స్థలాన్ని ఏపీ జెన్కో పలు నిర్మాణాలకు ప్రభుత్వం కేటాయించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయన స్థలాన్ని పర్యవేక్షణ చేశారు. ఆయన వెంట సివిల్ ఎస్ఈ వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం, 327 యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సాంబశివ, సూరజ్ చందు పలువురు సిబ్బంది ఉన్నారు.

## పోస్టల్ ఉద్యోగుల నిరసన




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 10 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి**

ద్వారకాతిరుమల బుధవారం నాడు గ్రామీణ తపాలా ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసనలు చేపట్టారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, వేతనాల పెంపుదల మరియు ఇతర డిమాండ్లను పరిష్కరించాలని వారు ద్వారకా తిరుమల పోస్ట్ ఆఫీస్ గేటు వద్ద నిరసనలు తెలుపుతూ డిమాండ్ చేశారు.

## జలజీవన్ మిషన్ పథకం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 10 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలం పి కన్నాపురం పంచాయతీ దడవల్లి లో జలజీవన్ మిషన్ పథకం లో భాగంగా ఆరు లక్షల రూపాయలతో నూతన బోరును నిర్మాణానికి భూమి పూజ చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూరపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు ,పార్టీ ఉపాధ్యక్షులు తుంగశివ, నాయకులు నాదెళ్ల వెంకటేశ్వరరావు కొండేటి సాయి, పాలే వెల రామకృష్ణ ,వీరమల్ల ఆనందరావు ,బూత్ ఇన్చార్జులు నున్న రాజేష్, కొంచెం శివ కృష్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శి సప్తగిరి స్థానిక నాయకులు పాల్గొన్నారు

## సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి జూలకంటి శోభారాణి



**జనసముద్రంన్యూస్,వెల్దుర్తి, జూలై 10 :**

తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ను మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి జూలకంటి శోభారాణి వెల్దుర్తి మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం

**రామాపురం జనసముద్రం న్యూస్ జూలై 10**

గౌరవనీయులైన మంత్రివర్యులు రాంప్రసాద్బిరెడ్డి ఆదేశానుసారం ఆయన సోదరుడు లక్ష్మీప్రసాద్బిరెడ్డి సూచనలమేరకు ఐటిడిపిబిచాంపియన్బినాగభూషణబిరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనకుబితొలిబిఅడుగు, డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో, నీలకంఠరావుపేట, 40,41,గ్రామ నాయకులు, , బూత్ ఇన్చార్జిలు ,మరియు కార్యకర్తలు , కలిసి సుపరిపాలనలోబితొలిబిఅడుగు కరపత్రం ని ఇచ్చి ,ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను మరియు సమస్యలను తెలుసుకోవడం జరిగింది.

ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. వారు అందించిన విలువైన అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో అప్డేట్ చేయడం జరిగింది.



## నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను జిల్లా ఎస్పీ గారితో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే





**జనసముద్రం న్యూస్ జూలై 10**

బిజినపల్లి మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను జిల్లా ఈరోజు ఎస్పీ పోలీస్ అధికారి శ్రీ వైభవ్ గైకవాడ్ ఐపీఎస్ గారితో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి . ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ– "ప్రజల మిస్సందేహ జీవనానికి పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినంద నీయం. భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక వనరులుసమకూర్చేందుకు నేను మద్దతుగా ఉంటాను"అని తెలిపారు ప్రజల సురక్షిత జీవనానికి పోలీస్ శాఖ చేస్తున్న సేవలు ప్రశంసనీయం. ఈ సీసీ కెమెరాలు భద్రతను మరింత బలోపేతం చేస్తాయి."ఈ కెమెరాలు నేరాలపై పర్యవేక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రజల భద్రతకు ఇది ఒక నూతన అడుగు ప్రస్తుతం మహిళలపై నేరాలు పెరుగుతున్న నే పథ్యంలో, సీసీ కెమెరాలు మహిళల రక్షణకు ఒక శక్తివంతమైన ఆయుధం."ట్రాఫిక్ జాం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కూడా ఈ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయి." కెమెరాలు ఉండడంతో నేరస్తుల్లో భయం పెరుగుతుంది. ప్రజల్లో భద్రత పట్ల భరోసా పెరుగుతుంది. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామం. మండల కేంద్రంలో కూడా సీసీ నెట్వర్క్ ను విస్తరించాలన్నది మా లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు , డిఎస్పి శ్రీనివాస్ యాదవ్ , సిఐ అశోక్ రెడ్డి మరియు నియోజకవర్గ ఎస్ఐలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మెగా పేరెంట్స్ సమావేశాలను జయప్రదం చేయండి.
## విద్యాసంస్థల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి సూచనలు సలహాలు ఇవ్వండి.

**దొనకొండ జన సముద్రం న్యూస్ జూలై 10.**

తమ విద్యా సంస్థలలో ఈనెల 10వ తేదీ గురువారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్ సమావేశాలలో పాల్గొని సమావేశాలను జయప్రదం చేయాలనిదొనకొండప్రభుత్వపాఠశాలప్రధానోపాధ్యాయుడు ఆదిమూలపు ప్రభుదాసు విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10వ తేదీన అన్ని విద్యాసంస్థలలో మెగా పేరెంట్స్ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు ఈనెల 10వ తేదీన దొనకొండ మండలంలోని కళాశాలలలో, పాఠశాలల్లో మెగా పేరెంట్స్ సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9 గంటల నుంచి మెగా



పేరెంట్స్ సమావేశాల కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని ,ఆ సమావేశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఆయా గ్రామాల లోని పెద్దలు ప్రజాప్రతినిధులనువిద్యావేత్తలనుఆహ్వానించనున్నట్లుగా వారు తెలిపారు ,

సందర్భంగావివిధకార్యక్రమాలునిర్వహించనున్నామని వారు పేర్కొన్నారు

కావున విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై విద్యాభివృద్ధికి విద్యాసంస్థల అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలు ఇచ్చి మెగా పేరెంట్స్ సమావేశాలను విజయవంతం చేయాలని మరియు మండల విద్యాశాఖ అధికారి అయిన ఎన్ సాంబశివరావు మండల విద్యాశాఖ అధికారి 2 షేక్ అమీర్ మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల పోలేపల్లి ఎస్సీ కు రావలసిందిగా ప్రధానోపాధ్యాయుడు ఆదిమూలపు ప్రభుదాస్ కోరడమైనది ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రమేష్ పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్
## -జన్మదిన కానుకగా 20వేల సైకిళ్లు వితరణ

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 10:**
**(కోహెడ ప్రసాదరావు)**

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 10వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం సైకిళు పంపిణీ చేశారు.

జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ అలాం, మున్సిపల్ కమిషనర్, ప్రఫోల్ దేశాయ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య లతోకలిసిఆయనఈకార్యక్రమానికిశ్రీకారంచెప్పారు. అందరూ పుట్టినరోజులకి పెద్దపెద్ద పూల దండాలు, సంబరాలు చేసుకుంటూ ఉండగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అందుకు భిన్నంగానిరాడంబరకిమారుపేరుగాతన పుట్టినరోజు జరప కొన్నారు. పైగా ఈ సందర్భంగా మోడి గిఫ్ట్



పేరుతో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో గల ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకి ఇరవై వేలు(20,000) సైకిళ్ళు పంపిణి చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నీ ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న పదవ తరగతి పేద విద్యార్థులకు ఈ సైకిల్ ను వితరణ చేయనున్నట్లు ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖసహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడించారు.

తానుఎంపిగా ఉన్నన్ని రోజులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సైకిళ్ళు పంపిణి చేస్తానని హామీ ఇచ్చారు.

దీంతోపాటు రాబోయే రోజుల్లో మరో కొత్త పథకం ఎల్ కే జీ నుంచి ఆరవ తరగతి వరకు చదువుకునే పిల్లలకు మోడీ కిట్టును అందిస్తానని హామీఇచ్చారు. అలాగే తన పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల జాబితా సిద్ధం చేయాలని జిల్లాకలెక్టర్ ను కోరారు. ఈ మేరకు డీఈవోలు ఎంఈఓలద్వారాజాబితాసిద్ధంచేస్తున్నట్లుసమాచారం.

## ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అన్నదానం

**ముక్కా వారి పల్లె,కాశీనగరం**
**అప్పారావు సర్కిల్ జనసముద్రం న్యూస్ జులై 10**

అంతర్జాతీయ సేవా ట్రస్ట్ రిజిస్టర్ నెంబర్ 165 జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఎన్.ఆర్.ఐ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ఆశ్రమం నందు ఆకలి తీర్చుకుంటున్న వృద్ధ మహిళలకు చీరలు అందించారు

ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దాదాపు మూడు సంవత్సరాలుగా నెలలో మూడు రోజులు ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేస్తూ గొప్ప మానవత్వం చాటుకుంటున్నారు.

అందులో భాగంగా 09-07-25 జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఉదయం 12:30 నుండి సాయంత్రం నాలుగు గంటలకు వరకు ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం జరిపించారు.

జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు ప్రత్యేకమైన భోజనాలను ఏర్పాటు చేసి అందరికీ వడ్డించారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆ దారిన వెళ్లే బాటసారులు సైతం ఆకలి తీర్చుకున్నారు అందరి ఆకలి తీర్చు కు ను గొప్ప అవకాశం కల్పించారు కులం, మతం, డబ్బు, ప్రాంతం, వర్గం, రాజకీయం, సంబంధం లేని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఇందులో ఏ ప్రాంతం వారైనా, ఏ వర్గం వారైనా, ఏ మతం వారైనా, ఏ కులం వారైనా, ఏ రాజకీయ పార్టీ వారైనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశం కల్పిస్తున్నారని

ఈ ప్రాంతంను, అప్పారావు సర్కిల్ ,కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం అని పిలవబడతారని ఇక్కడ కులం, మతం, వర్గం, ప్రాంతం, రాజకీయం, డబ్బు, ప్రస్తావనలేని అన్ని కులాల వారు, అన్ని మతాలవారు, అన్ని వర్గాల వారు వసతి పొందే గొప్ప అవకాశాన్ని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యంస్వామిస్థాపించారనిమేనేజర్రఘురామయ్య తెలిపారు.

**ముఖ్య గమనిక**

ఏ ప్రాంతం వారైనా అన్నదానం జరిపించవలసిన



వారు పుట్టిన రోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా లేదా సేవాభావముతో అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులకు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని జీవనజ్యోతి ఆనందనిలయ బృందం ప్రత్యేకంగా తెలిపారు.

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్,**

**9703105755,9030068619,9440883354,8501005384,7893603901,8096480915,8688069374,**

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపులు..

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూలై.10.**

గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు భక్తులచే సమర్పించబడిన కానుకలు మొక్కుబడుల హుండీలను ది.

09.07.2025 వ తేది ఉదయం 10.00 గం. ల నుండి గుడివాడ తనిఖీదారు దేవాదాయ శాఖ ఉయ్యూరు సుధాకర సమక్షంలో ఆలయ

కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఆండాళ్ గోష్టి సభ్యులు మరియు కోలాట సమాజం వార్ల సహాయంతో సుమారుగా మూడు నెలల 26 రోజులకు రూ. 4,33,368/- అక్షరాల నాలుగు లక్షల 33 వేల 368 రూపాయలు వచ్చి ఉన్నదని మరియు బంటుమిల్లి రోడ్ లో





వేంచేసి ఉన్న భీమేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మధ్యాహ్నం 02.00 గంటల హుండీలను తెరిచి లెక్కించగా రెండు నెలల 12 రోజులకు 1,68,302/- రూపాయలు ఆదాయంగా వచ్చినది అని అందులోకు సహకారం అందించిన భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ కందుల వేణుగోపాలరావు కోలాటకం భజన సమాజం సభ్యులు మరియు దేవాదాయ శాఖ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై నిఘా... నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీ
## -మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఎస్ఐ అభిలాష్

**జనసముద్రం న్యూస్, కోహెడ, జూలై 10**

గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి రహిత జిల్లా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై అభిలాష్ కోరారు.

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో బుధవారం నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో సోదాలు నిర్వహించారు.జిల్లాపోలీస్కమిషనర్ ఆదేశానుసారం కోహెడ మండల కేంద్రంలో కిరాణా షాపులలో టీకొట్లలోపాన్డబ్బాలువంటితదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. డాగ్ స్క్వాడ్ తో పోలీసులు



తనిఖీచేయడంతోప్రజలుభయభ్రాంతులకుగురయ్యారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు చాక్లెట్స్ లలో కలిపి విక్రయించడం, అలాగే చాటుమాటుగా క్రయవిక్రయాలుజరపడంవంటివి నేరమని అన్నారు. యువత తాత్కాలిక ఆనంద సుఖాల కోసం మత్తు పదార్థాల భారిన పడకూడదని, తద్వారా తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకున్నవారగుతారని ఎస్సై అభిలాష హెచ్చరించారు.

ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉన్నా,విక్రయించినవెంటనే డయల్ 100,తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ 1908 నంబర్, కోహెడ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కోహెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో గంజాయి ముఠా అరెస్ట్

- జమ్మికుంటలో గంజాయి ముఠా పట్టివేత..
- పోలీసుల అదుపులోకి నలుగురు యువకులు
- గంజాయి విలువ రూ.3.75 లక్షలు
- పోలీసుల దాడి విజయవంతం




**జనసముద్రం న్యూస్ జూలై 10 జమ్మికుంట**

మత్తు మాయలో యువతను పడేస్తున్న గంజాయి ముఠాను జమ్మికుంట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోనిఎఫ్‌సిఐగోడౌన్‌సమీపంలోమంగళవారం సాయంత్రం నిర్వహించిన ఆకస్మిక తనఖాలో నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి మొత్తం 15 కిలోల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి విలువ సుమారు రూ.3.75 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. పోలీసులకు నమ్మదగిన సమాచారం అందడంతో సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో గస్తీ చేపట్టారు. అనుమానాస్పదంగా రెండు బైక్‌లపై వచ్చిన నలుగురు వ్యక్తులు పారిపోవడానికి యత్నించగా వారిని అదుపులోకి తీసుకుని పరిశీలించగా గంజాయి ఉన్నట్టు నిర్ధారణ అయింది. విచారణలో బయటపడ్డ నిజాలు వీరు గత ఆరు నెలలుగా గంజాయిని పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి యువతకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ నుండి గంజాయి తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారని కూడా విచారణలో వెల్లడైంది.

**నిందితుల వివరాలు...**

1. మోహమ్మద్ అఫ్రీద్ (23) – భీమ్పల్లి (1.4 కిలోలు గంజాయి – రూ.35,000)
2. పాశం తరుణ్ (24) – వావిలాలపల్లి (5.055 కిలోలు – రూ.1,26,375)
3. జనగాం శశి ప్రీతం (24) –తీగలగుట్టపల్లి (6.380 కిలోలు – రూ.1,59,500)
4. బండి పూర్ణచందర్ కుమార్ (23) –కిసాన్ నగర్ (2.165 కిలోలు – రూ.54,125)

మొత్తం స్వాధీనం: 15 కిలోల గంజాయి
మొత్తం విలువ: రూ.3,75,000

**ఏసీపీ వి. మాధవి వ్యాఖ్యలు...**

నేడు బుధవారం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా హుజురాబాద్ డివిజన్ ఏసీపీ వి. మాధవి మాట్లాడుతూ: "మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు పాడవుతోంది. మాదక ద్రవ్యాల దందాకు అడ్డుకట్ట వేయడానికి పోలీసులు గట్టిగా పనిచేస్తున్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరుతున్నాం." దాడిలో పాల్గొన్న సిబ్బంది ఎస్. రామకృష్ణ – ఇన్‌స్పెక్టర్ ఎ. సతీష్ – సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం. యాఖుబ్ – హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ ఖదీర్, ఆర్.జలేందర్–కానిస్టేబుళ్లు పట్టుబడిన నిందితులపై కేసునమోదుచేసిమరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# జువ్వాడి భవన్ లో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగరావు.

**జనసముద్రం న్యూస్ జూలై 10**

జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావుస్వగృహంజువ్వాడిభవన్‌లో పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమం శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు



**అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ**

సీతక్క ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడు ఆమెకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు సీతక్క అని పిలువబడే దన్సరి అనసూయ జననం 9జూలై 1971 ఒక భారతీయ రాజకీయ నాయకురాలు ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమం శాఖలకు క్యాబినెట్ మంత్రిగా పనిచేస్తున్నారని ఆమె తెలంగాణ శాసనసభలో ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు ఆమె 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలు 2018 , 2023లో తెలంగాణ శాసనసభ ఎన్నికలలో విజయం సాధించింది ఆమె జూన్ 2018లో ఆల్ ఇండియా మహిళాకాంగ్రెస్‌జనరల్‌సెక్రటరీగా నియమితులయ్యారని ఆగస్టు 2019లో ఛత్తీస్‌గఢ్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గానియమితులయ్యారన్నారు

ఆమెను కొన్నిసార్లు తెలంగాణ ఉక్కు మహిళ అని పిలుస్తారన్నారు కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అలసత్వంతోనే ఆలయ అధికారులపై దాడులు భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్



**మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ జూలై 10**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం , ప్రభుత్వ అలసత్వంతోనే ఆలయ అధికారులపై దాడులు జరుగుతున్నాయని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.
బుధవారంఆయనఒకప్రకటన ద్వారా మాట్లాడుతూ.. భద్రాద్రికొత్తగూడెంజిల్లాలోనిశ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ మరియుతెలంగాణరాష్ట్రసరిహద్దుప్రాంతంపురుషోత్తయపట్నంలో ఉన్న ఆలయ భూముల ఆక్రమణలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ ఈఓ రమాదేవిపై గ్రామస్తులుదాడిచేయడంహేయమైనచర్యగాపేర్కొన్నారు.ఆమె స్పృహతప్పి పడిపోవడం బాధాకరమన్నారు. భద్రాచలం రామాలయానికి చెందిన 889 ఎకరాల భూమి చాలా కాలంగా ఆక్రమణకు గురైందని ఈవ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని ఆలయ భూములకు సంబంధించి దేవస్థానానికి పట్టాదార్ పాస్ పుస్తకాలు కూడా వచ్చాయని అన్నారు.ఈ క్రమంలో నిర్మాణాలు చేపట్టొద్దని అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ ఈవోపై కర్రలతో దాడి చేయడం అమానుషమన్నారు. ఈఘటనపైముఖ్యమంత్రిమరియు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి స్పందించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా సంవత్సరం పూర్తి చేసుకున్న నగరిగారి ప్రీతం

**జనసముద్రం న్యూస్ జూలై 10 (డోర్నకల్ డివిజన్)**



తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా నగరాగారి ప్రీతమ్ గారు పదవి బాధ్యతలు చేపట్టి నేటికీ సంవత్సరాన్ని పూర్తి చేసుకున్న శుభసందర్భన్ని పురస్కరించుకుని ఈ రోజు కురవి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరాగారి ప్రీతీమ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు
ఈసందర్భంగా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్ మాట్లాడుతూ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన నాటి నుండి ఎస్సి ల కోసం ఎంతగానో శ్రామిస్తున్న చైర్మన్ గారికి కృతజ్ఞతలు తెలియజేసారు.
ఈ కార్యక్రమములో కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్, ఎస్సి సెల్ జిల్లా నాయకులు కోర్ని అనిల్,సురుగు రంగన్న,హెచ్చు శివ,మోహన్, ప్రసాద్,నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి జూలకంటి శోభారాణి

**జనసముద్రంన్యూస్ ,వెల్దుర్తి, జూలై 10 :**

తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ను మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి జూలకంటి శోభారాణి వెల్దుర్తి మండలకేంద్రమైనవెల్దుర్తిలోనిఎస్సీకాలనీలోనిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె ఇంటింటికి వెళ్లి కూటమిప్రభుత్వంలోఅందుతున్నసంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిగురించి ప్రజలకు వివరించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఈకార్యక్రమంలోపలువురుటీడీపీనాయకులు,కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

- సిఐటియు నాయకులు చింతల యాదయ్య
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్ సబిత...

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (జులై.10) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ లో దేశవ్యాప్త సమ్మె విజయవంతంగా ముగిసింది.ఈ సమ్మెలో సిఐటియు,ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.ముందుగా జోడిమెట్ల నుండిబైకు మరియు కార్లతో పెద్ద ర్యాలీగా ఘట్కేసర్ లోని బ్రూక్ బాండ్ బాండ్ వెంచర్లో ముగిసింది. తర్వాత బహిరంగ సభ జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటి నాయకులు చింతల యాదయ్య,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్ సబిత,ఏఐటియుసి రాష్ట్ర నాయకులు కే జయచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్,ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎన్ సృజన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 లేబర్ కోడ్లను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను అనేక కష్టాలకు గురి చేస్తున్నారు.ప్రతి కార్మికుడికి 26 వేల రూపాయలు కనీస వేతన ఇవ్వాలని,ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని,గత గ్రామపంచాయతీ కార్మికులకు మున్సిపల్ జీతాలు ఇవ్వాలని,గత ఎనిమిది నెలల నుంచి ఏరియల్ ఇవ్వాలని వారు కోరారు.మధ్యాహ్న భోజన కార్మికులకు వెంటనే బిల్లులుఇవ్వాలని,కనీస వేతనం 26,000 ఇవ్వాలని,





అంగన్వాడీ టీచర్స్ పని భారం తగ్గించి,వారికి 26 వేల జీతం ఇవ్వాలని ముఖ్యమంత్రి తీసుకొని వచ్చిన 282 జీవోను రద్దు చేయాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిజెపి మోడీ ప్రభుత్వం 12 గంటల పని తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరుస్తున్నాడు.సరియైన జీతాలు లేక ఇచ్చే జీతాలు సరైన టైమ్ కి ఇవ్వక కార్మికులను ఇటు రాష్ట్ర ప్రభుత్వం,అటు కేంద్ర ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈరోజు సమ్మెలో దేశంలో అంగన్వాడీలు,ఆశా వర్కర్లు,మున్సిపల్ కార్మికులు,కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,మధ్యాహ్న భోజన కార్మికులు ఈ సమ్మెలో ఉదయం నుంచే పాల్గొన్నారు.బిజెపి పై ఉన్న ఇటు రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను సమ్మెలో పాల్గొని చూపించారు.ఇది గమనించి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా దిగివచ్చి కార్మికుల చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,అన్ని రంగాల కార్మికులను పర్మినెంట్ చేయాలని,వారికి ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని,వీరు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షుడు కడమంచి యాదగిరి,పోచారం మున్సిపల్ అధ్యక్షులు గాంధారి అశోక్,ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు ఏం రామచందర్,అంగన్వాడి రాష్ట్ర అధ్యక్షురాలు పేరి జాన్,జిల్లా అధ్యక్షురాలు సుచిత్ర,ఆశ మండల అధ్యక్షురాలు ఎస్ లక్ష్మి,మధ్యాహ్న భోజన మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పుష్ప,పిఎన్ఎం కళాకారుడు కొండూరి భాస్కర్,ఎన్.పి.ఆర్.డి జిల్లా అధ్యక్షుడు కొయ్యడచంద్రమోహన్,గుర్రంనాగమణి,చంద్రశేఖర్, మల్లేష్,ముత్తమ్మ ఏ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.ఘట్కేసర్ లోపెద్ద ర్యాలీ చేయడం జరిగింది.

# 25వ వార్డు లో జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి" కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, జూలై 10**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 25వ వార్డు లో బుధవారం ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, సుపరిపాలన లో తొలి అడుగు – ఇంటింటికి టిడిపి కార్యక్రమం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు జరిగింది. ఈ కార్యక్రమంలో లో మాచర్ల పట్టణ 25 వ వార్డు ఇ%శీ%ఛార్జ్ – దొడ్డా. చందు, షేక్. బాషా, జనసేన లక్ష్మణ్, అమర లింగం పాల్గొని సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన రాష్ట్ర ఆహార కమిషనర్ చైర్మన్

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 10 ద్వారక తిరుమల మండల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ను రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ ప్రసాద్ రెడ్డి బుధవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు వంటశాల స్టోర్ రూమ్ పరిశీలించారు 682 మంది విద్యార్థులకు గాను కేవలం నలుగురు వంట మేస్త్రులు మాత్రమే ఉన్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులతో మాట్లాడారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.



# డిజేఎఫ్ రాష్ట్ర కమిటీ ఎన్నిక

- రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన డీజేఎఫ్ జర్నలిస్టులు
- ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల నిర్వహణ,

**జనసముద్రం న్యూస్, జైపూర్ జూలై 10:**

ఉద్యమాల గడ్డ పెద్దపెల్లి జిల్లాలో భారీ సంఖ్యలో తరలివచ్చిన డిజేఎఫ్ కుటుంబ సభ్యుల సమక్షంలో నేడు డిజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల నిర్వహణ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా పార్వతి రాజిరెడ్డిని అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా సోరుపాక రాజు, రాష్ట్ర కార్యదర్శిగా తాళ్ల పెల్లి రమేష్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సాగంటి మంజుల, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాస మహేష్ పటేల్, జాతీయ కార్యదర్శిగా కోల శ్రీనివాస్,జాతీయ కార్యవర్గ సభ్యులుగా వేణుగోపాల్ రెడ్డి,పిల్లిరాజమౌళినిఅదేవిధంగారాష్ట్రఉపాధ్యక్షులుగా రహిమాన్ ఆలీ ,మహేష్ పటేల్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .





ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డిజేఎఫ్ అధ్యక్షులు మోకనపల్లి బద్రి ,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమారస్వామి , సిరిపురం మధు, మంతెనసతీష్ వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి జిల్లాల ఉపాధ్యక్షులు గౌరవాధ్యక్షులు డి జె ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# కోనంపేటలో చోరీ



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 10**

లక్కిరెడ్డిపల్లె మండలం కోనంపేట గ్రామంలోని కోయలకుంట రామచంద్రయ్య ఇంట్లో బుధవారం నాడు పట్టపగలు చోరీ జరిగింది. ఈ సందర్భంగా బాధితుడు వివరాలు మేరకు బాధితుడు రామచంద్రయ్య కుటుంబ సభ్యులు పొలం పనుల మేరకు పొలం వద్దకు వెళ్ళగా ఇదే అదునుగా భావించి దొంగలు గడ్డపారతో తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి బీరవాలోని లక్ష రూపాయలు నగదు బంగారం అపహరించిపోయారని బాధితుడు కోయాలకుంట రామచంద్రయ్య తెలిపారు. లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# సుపరిపాలన లో తొలి అడుగు – ఇంటింటికి టీడీపీ కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి

**జనసముద్రంన్యూస్,మాచర్ల, జూలై 10**

తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాచర్ల గౌరవ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికిటిడిపి కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి పాల్గొని కూటమి ప్రభుత్వంలోఅందుతున్నసంక్షేమం,జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి, స్థానిక సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు



పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీల ధర్నా

**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ జులై 10**

లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రమైన ఎండిఓ ఆఫీస్ ఎదురుగా అంగన్వాడీ లందరూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు బుధవారం దేశం మొత్తం కార్మికులందరూ వారి వారి మండలాల్లో జిల్లా కేంద్రాలలో కార్మికులందరూ న్యాయబద్ధంగా ధర్నాలు నిర్వహించారు లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలోని అంగన్వాడీలందరూ పాల్గొని సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని గౌరవేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఫేస్ యాప్ తీసేయాలని యాపులన్నింటినీ కలిపి ఒక యాప్ గా మార్చాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు ఆయాలు పాల్గొనడం జరిగింది

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram